# ప్రజా గొంతుక

తెలుగు డిజిటల్ పత్రిక

ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

విలేకర్లు కావలెను

ప్రజా గొంతుక

దిన పత్రిక & చానల్‌లో తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాలకు స్టాఫ్ రిపోర్టర్లు మరియు అన్ని నియోజకవర్గలలో,మండలలో రిపోర్టర్లు కావలెను.

ఆసక్తి కలిగిన యువతి యువకులకు అవకాశం కలదు.

సంప్రదించండి 9948686969

తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ సంచిక :540 (కాంప్లిమెంటరీ కాపీ) పేజీలు : 12ఆదివారం 08 డిసెంబర్ 2024

Digital Edition

## రజాకార్ల ఆగడాలకు ఎదురొడ్డి నిలిచిన జిల్లా నల్గొండ

ప్రజా గొంతుక డెస్క్ రజాకార్ల ఆగడాలకు ఎదురొడ్డి నిలిచిన జిల్లా నల్గొండ అని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. నల్గొండ జిల్లా కేంద్రంలో నిర్వహించిన బహిరంగ సభలో ఆయన మాట్లాడారు.కేసీఆర్ నిర్లక్ష్యం కారణంగా నల్గొండ జిల్లా అభివృద్ధికి నోచుకోలేదన్నారు.



కేసీఆర్ వరి వేస్తే.. ఉరే అన్నారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం వరి వేసిన వారికి రూ.500 బోనస్ ఇస్తుందని తెలిపారు. తెలంగాణలోనే వరి పంటలో నల్గొండ జిల్లా నెంబర్ వన్ అని తెలిపారు సీఎం రేవంత్ రెడ్డి.వ్యవసాయం అంటే పండుగ అనేలా తమ ప్రభుత్వం చేస్తోందన్నారు. కేసీఆర్ ఎప్పుడైనా ప్రతిపక్ష పాత్ర పోషించారా..? అని ప్రశ్నించారు. కేసీఆర్ ఆత్మ పరిశీలన చేసుకోవాలన్నారు. ఎస్ఎల్బీసీ టన్నెల్ పూర్తి చేసి ఉంటే.. నల్గొండ జిల్లా ఫ్లోరైడ్ సమస్య పరిష్కారమయ్యేది అన్నారు. శాసన సభలో ప్రతిపక్షం స్థానం కలిగి ఉండటం తెలంగాణకే మంచిది కాదు అన్నారు సీఎం రేవంత్ రెడ్డి. ఉమ్మడి రాష్ట్రంలో జరిగిన అన్యాయం కంటే.. కేసీఆర్ పాలనలోనే నల్గొండకు ఎక్కువ అన్యాయం జరిగిందని తెలిపారు.

## బిఆర్ఎస్ పై ప్రజలకు అభిమానం తగ్గలే...



ప్రజా గొంతుక డెస్క్ ఏడాది పాలనలోనే తెలంగాణ ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వంపై మనసు విరిగిందని, మళ్లీ అధికారం కేసీఆర్‌కే దక్కుతుందని ఓ సర్వే ప్రతినిధి చెప్పినట్లు బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పేర్కొన్నారు.ఇవాళ నా వద్దకు ఓ సర్వే ప్రతినిధి వచ్చి.. ఈ ఏడాది పాలన గురించి విశ్లేషణాత్మకంగా చెప్పారు. పార్టీ ఫిరాయింపులకు పాల్పడ్డ నియోజకవర్గాల్లో ఉప ఎన్నికలు వస్తే ఎలా ఉంటుందో చెప్పారు. ఆయన చెప్పిన మాట ఏంటంటే.. సహజంగా ఏ ప్రభుత్వం మీద అయినా మూడు, నాలుగేండ్ల తర్వాత కోపం వస్తది.. తెలంగాణ ప్రజలకు ఓపిక పట్టే గుణం ఉంది. కానీ ఈ కాంగ్రెస్ ప్రభుత్వం మీద ఏడాదిలోనే మనసు విరిగింది. కేసీఆర్ నాయకత్వంలో పోరాటాలు చేస్తున్నారో దీన్ని తప్పకుండా కొనసాగించండి.. అధికారం కేసీఆర్‌కు దక్కుతుందని చెప్పారని కేటీఆర్ తెలిపారు.గాంధీ భవన్ బోసిపోతోంది%ొ% తెలంగాణ భవన్ నిత్యం కళకళలాడుతోంది. లగచర్ల గిరిజన ఆడబిడ్డలు అందరూ వచ్చి తమ కుటుంబ సభ్యులను జైలు నుంచి విడిపించాలని కోరారు. వారి విడుదల కోసం లీగల్ సెల్ బృందం కష్టపడి న్యాయ పోరాటం చేస్తున్నారు. గిరిజన రైతులను బయటకు తీసుకొస్తామని ధైర్యం చెప్పాను. ఈ ఘటనపై జాతీయ మానవ హక్కుల కమిషన్, ఎస్సీ, ఎస్టీ కమిషన్లకు కూడా ఫిర్యాదులు చేశాం. ఇక మా బకాయిలు ఇప్పించాలని మాజీ సర్పంచ్‌లు అడిగారు. ఆశా వర్కర్లు మా గురించి అసెంబ్లీలో మాట్లాడాలని కోరుతున్నారు. ఈ ఒక్కరోజే అందరూ తెలంగాణ భవన్‌కు వచ్చి తమ సమస్యలను విన్నవించుకున్నారని కేటీఆర్ తెలిపారు.

## రేవంత్ అన్నకి హృదయ పూర్వక అభినందనలు

ప్రజా గొంతుక డెస్క్ తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏడాది పాలనను పూర్తి చేసుకున్న సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ అన్నకి, ఆయన సహచర మంత్రులకు, ఎమెల్యేలకు, ప్రతి ఒక్క కాంగ్రెస్ కార్యకర్తకు హృదయ పూర్వక అభినందనలు అంటూ ఏపీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల ట్వీట్ చేశారు.ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేస్తూ, రాష్ట్ర ప్రభుత్వంలో ప్రజలందరినీ భాగస్వాములను చేస్తూ, సంక్షేమ, అభివృద్ధి రాజ్యంగా, తెలంగాణ రాష్ట్రాన్ని తీర్చిదిద్దడమే ధ్యేయంగా ముందుకు సాగడం అభినందనీయమని చెప్పారు. కాంగ్రెస్ తోనే రాష్ట్రాల అభివృద్ధి జరుగుతుందని, హస్తమే దేశానికి అభయహస్తమని వైఎస్ షర్మిల చెప్పారు.కాగా, మరో ట్వీట్‌లో ఆమె ఏపీ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌పై తీవ్ర విమర్శలు గుప్పించారు. 'రేషన్ బియ్యం అక్రమాలపై విచారణకు స్పెషల్ సిట్ వేయడం సంతోషం. మరి సోలార్ విద్యుత్ ఒప్పందాల్లో జరిగిన రూ.1750 కోట్ల ముడుపులపై విచారణ ఎక్కడ? బియ్యం మాఫియాపై పెట్టిన శ్రద్ధ.. అదానీ అక్రమ డీల్ పై ఎందుకు పెట్టలేక పోతున్నారు?అమెరికా దర్యాప్తు సంస్థలు ఇచ్చిన నివేదికలకు విలువ లేదా? మాజీ ముఖ్యమంత్రి స్వయంగా లంచాలు తీసుకున్నారని నివేదిక ఇస్తే, నిజాలు నిగ్గు తేల్చే బాధ్యత మీది కాదా? మీరు కూడా అదానీకి అమ్ముడుపోయారా? తీగ లాగితే మాజీ ముఖ్యమంత్రితో పాటు, అదానీని సైతం అరెస్టు చేయాల్సి వస్తుందని భయపడుతున్నారా? నోరు విప్పకుండా, విచారణ చేయకుండా మౌనంగా ఉండేందుకు అదానీ మీకు ఎంత లంచాలు ఆఫర్ చేశారు?' అని షర్మిల ప్రశ్నించారు.





## కోడెల విక్రయము వార్తలు అవాస్తవం

ప్రజా గొంతుక డెస్క్ వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానంలో కోడెలను అక్రమంగా విక్రయించినట్లు వచ్చిన వార్తల్లో నిజం లేదని అటవీ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ చెప్పారు.ప్రభుత్వంపై బురదజల్లే రీతిలో కుట్రపూరితంగా ప్రచారమవుతున్న తప్పుడు వార్తలను ఆమె ఖండించారు.

## కొత్త పథకం తెచ్చిన సీఎం చంద్రబాబు



ప్రజా గొంతుక డెస్క్ సంక్షేమ వసతిగృహాల్లోని విద్యార్థులకు విద్యార్థులకు సౌకర్యాలు అంతంతమాత్రంగానే ఉంటాయి. వసతిగృహాల్లో అనారోగ్యం, ఆటలు ఆడినప్పుడు దెబ్బలు తగిలితే ఆసుపత్రికి తీసుకెళ్తే ఆ ఖర్చు సంక్షేమ అధికారులపై పడుతోంది.దీంతో వారు వెనకడుగు వేస్తున్నారు. అందుకే ఏపీ ప్రభుత్వం హాస్టల్స్‌లో ఉండే విద్యార్థుల కోసం సరికొత్త విధానానికి శ్రీకారం చుట్టింది. రాష్ట్రంలోని ఒక జిల్లాలో తొలిసారి సంక్షేమ వసతి గృహాల్లో విద్యార్థులకు సరికొత్త పథకం తీసుకునేందుకు సన్నాహాలు చేస్తున్నారు. దీంతో డ్రాపౌట్స్ తగ్గే అవకాశం ఉంది. విద్యార్థులకు ప్రయోజనం కలిగేలా తీసుకొస్తున్న బీమా పథకం ఎక్కడ, ఎప్పుడు అమలు అవుతుందో తెలుసుకుందాం.ఏపీలో తొలిసారి సంక్షేమ వసతిగృహాల్లోని విద్యార్థుల ఆరోగ్యానికి భరోసా ఇచ్చేందుకు విద్యార్థులకు గోల్డెన్ అవర్ బీమాను కోనసీమ జిల్లాలో అమలు చేయాలని ఉన్నతాధికారులు సిద్ధమయ్యారు. ఇందుకు సంబంధించి సాధ్యసాధ్యాలపై బ్యాంకర్లు, అధికారులతో సమీక్ష నిర్వహించారు. విద్యార్థులకు గోల్డెన్ అవర్‌లో నాణ్యమైన వైద్యం అందించాలనే లక్ష్యంతో ఈ బీమా పథకాన్ని అమలుచేయాలని కోనసీమ జిల్లాలో భావించారు. ఈ నెల 15 తర్వాత బీమాను అమలు కానుంది.విద్యార్థులు అనారోగ్యం, జ్వరం, ఆటలు ఆడే సమయంలో దెబ్బలు తగలడం వంటి సందర్భాల్లో ఈ బీమా ఉపయోగపడనుంది. కేవలం 200 రూపాయలకే 50వేల విలువైన బీమాను అందించేందుకు కోనసీమ జిల్లా అధికారులు కసరత్తు చేస్తున్నారు. ఆ రూ.200 కూడా విద్యార్థులకు బారం కాకుండా డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కలెక్టర్ డాక్టర్ ఆర్ మహేష్ కుమార్ సరికొత్త ఆలోచన చేశారు.ఈ అంశాన్ని సంబంధిత బీమా రంగ అధికారులతో మాట్లాడి తక్కువ ధరకే బీమా సదుపాయం కల్పించేలా చర్యలు తీసుకున్నారు. ప్రీమియం డబ్బులు విద్యార్థులపై భారం కాకుండా కార్పొరేట్ సామాజిక బాధ్యత (సీఎస్ఆర్) కింద వేదాంత సంస్థ నుంచి నిధులు సమకూరేలా చర్యలు తీసుకున్నారు.



## కేసీఆర్‌ను ఆహ్వానించిన మంత్రి పొన్నం ప్రభాకర్

ప్రజా గొంతుక డెస్క్ తెలంగాణ రాజకీయాల్లో నేడు ఓ ఆసక్తికరమైన పరిణామం చోటుచేసుకుంది. ఎల్లుండి డిసెంబర్ 9 నాడు సెక్రటేరియట్ ఆవరణలో తెలంగాణ తల్లి విగ్రహం ఆవిష్కరించనున్న సంగతి తెలిసిందే.కార్యక్రమానికి రావాల్సిందిగా ఆహ్వానిస్తూ మంత్రి పొన్నం ప్రభాకర్ వెళ్లి మాజీ సీఎం, బీఆర్ఎస్ చీఫ్ కేసీఆర్ ను కలిశారు. మంత్రి పొన్నం ప్రభాకర్ ఎర్రవెల్లి ఫామ్ హౌజ్‌కు వెళ్లి ప్రభుత్వం తరపున కేసీఆర్‌ను ఆహ్వానించారు.మరోవైపు తెలంగాణ గత ప్రభుత్వం రూపొందించిన తెలంగాణ తల్లి విగ్రహ నమూనాను, రూపు రేఖలను రేవంత్ రెడ్డి సర్కారు మార్చేసింది. ఇప్పటివరకు ఉన్న తెలంగాణ తల్లి విగ్రహం తెలంగాణ తల్లిని ప్రతిబింబించడం లేదని కాంగ్రెస్ పార్టీ చెబుతోంది. అందుకే విగ్రహంలో మార్పులు చేసినట్లు ఆ పార్టీ అభిప్రాయపడుతోంది.అయితే, రేవంత్ రెడ్డి ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయాన్ని బీఆర్ఎస్ నేతలు తప్పుపడుతున్నారు. కాంగ్రెస్ పార్టీ తమ ఉనికిని చాటుకోవడం కోసమే పేర్లు, విగ్రహాలు మార్చుతోందని ఆ పార్టీ నేతలు ఆరోపిస్తున్నారు. ఈ క్రమంలో ప్రభుత్వ ఆహ్వానాన్ని కేసీఆర్ పరిగణనలోకి తీసుకుంటారా? అనే ప్రశ్న తలెత్తుతోంది. తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణకు కేసీఆర్ హాజరైతే, తెలంగాణ తల్లి విగ్రహం మార్పును పరోక్షంగా వారు సమర్థించినట్లే అవుతుందనేది రాజకీయ విశ్లేషకుల అభిప్రాయం. అందుకే ఆయన ఈ కార్యక్రమానికి హాజరవుతారా అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

## ముప్పారం గ్రామంలో భూమిపూజ చేసిన ఎమ్మెల్యే కడియం శ్రీహరి





ప్రజా గొంతుక న్యూస్ /స్టేషన్ ఘణపూర్/ ప్రతినిధి

ధర్మసాగర్ మండలం ముప్పారం గ్రామంలోశ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి ఆలయ నిర్మాణానికి శనివారం మాజీ ఉపముఖ్యమంత్రి స్టేషన్ ఘనపూర్ శాసన సభ్యులు కడియం శ్రీహరి భూమిపూజ చేశారు ఆలయాన్ని తొందరగా నిర్మించుకోవాలని సూచించారు కార్యక్రమంలో గౌడ సంఘం నాయకులు పలువురు కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడుగా దండు ఆనంద్

ప్రజా గొంతుక ప్రతినిధి:- మక్తల్:-07-12-2024



మక్తల్ నియోజకవర్గం మాగనూర్ మండల నూతనంగా ఎన్నికైన యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు దండు ఆనంద్ కుమార్ ను మక్తల్ ఎమ్మెల్యే" "డా" వాకిటి శ్రీహరి పార్టీ సీనియర్ నాయకులు శాలువాతో సత్కరించారు కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కోసం అహర్నిశలు శ్రమించే యువతను పార్టీకి మరింత చేరువ చేస్తానని అన్నారు ఈ సందర్భంగా తన గెలుపు కోసం సహకరించిన ప్రతి ఓటర్లకు మండలం నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి తన వంతు కృషి చేస్తానని పేర్కొన్నారు.

## టీఎస్ యుటిఎఫ్ జిల్లా మహాసభలను జయప్రదం చేయండి

ప్రజా గొంతుక న్యూస్ / చౌటుప్పల్




బీబీనగర్ లో జరిగే టీఎస్ యుటిఎఫ్ యాదాద్రి భువనగిరి ఐదవ జిల్లా మహాసభలను విజయవంతం చేయాలని కోరుతూ జడ్పిహెచ్ఎస్ కొయ్యలగూడెం ప్రధానోపాధ్యాయులకు మరియు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులకు ఆహ్వానాన్ని అందజేస్తున్న టీఎస్ యుటిఎఫ్ చౌటుప్పల్ మండల అధ్యక్షులు కంబాలపల్లి శ్రీను జిల్లా మహాసభ ప్రతినిధి మట్టయ్య వాయిస్ ఆఫ్ తెలంగాణ కన్వీనర్ వీ నరేష్ మండల కార్యదర్శి వెంకటేశ్వర్లు మరియు ఖాజా తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యమకారుల ప్రత్యేక ప్యాకేజి బిల్లు పెట్టండి

ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్




తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ చేపట్టే ప్రజా పాలన ఉత్సవాలు కాదండి అసెంబ్లీలో రేపు ఉద్యమకారులకు ప్రత్యేక ప్యాకేజీ బిల్లు పెట్టండి కామ్రేడ్ రెబ్బర్స్ రాములు సిపిఐ జిల్లా నాయకులు మల్లీ దేశ ఉద్యమకారులు రామన్నపేట తెలంగాణ రాష్ట్రం రావడానికి 2000 సంవత్సరం నుండి 2014 వరకు పల్లె నుండి పట్టణాల వరకు తెలంగాణ ప్రజలు విద్యార్థులు యువకులు మేధావులు కళాకారులు మహిళలు రైతులు అనేక పోరాటాలు చేసి తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు చేసుకున్నారు తెలంగాణ వచ్చిన తర్వాత ఉద్యమకారులను గుర్తించలేదు రేపు జరగబోయే అసెంబ్లీ సమావేశాలలో ఉద్యమకారులకు ప్రత్యేక ప్యాకేజీ ప్రకటించి అంచలవారిగా ఉద్యమకారులను ఆదుకోవాలని రెబ్బాస్ రాములు కోరారు తెలంగాణ రాష్ట్రం వచ్చిన అనంతరం తెలంగాణలో పోరాటం చేసిన ఉద్యమకారులు అనేక విధాలుగా రాస్తారోకులు రైలు రోకోలు సడక్ బందులు మానవహారం మిలియన్ మార్చి ఇలాంటి రాత్రి అనక పగలనక తన కుటుంబాలను పక్కనపెట్టి ఉద్యమాలు చేసి పోలీసుల లాటిన్ తిని జైలు జీవితం గడిపి కోర్టుల చుట్టూ తిరుగుతూ ఆర్థికంగా ఇబ్బంది పడుతూ ఇతర రాష్ట్రాలకు వలసలు పోయి కారా?నాలను లారీల క్లీనర్ గా కార్మికులుగా చాలీచాలని జీతంతో జీవితం కడుపుతున్నారు అందుకు గత టిఆర్ఎస్ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన అనంతరం ప్రభుత్వంలో కొనసాగుతూ ఇలాంటి ఉద్యమకారులను గుర్తించకుండా ఉద్యమ ద్రోగులకు తమ కుటుంబాల స్వభావం కోసం పెద్దపీట వేసినది ఉద్యమకారులను గుర్తించమని టీఆర్ఎస్ ప్రభుత్వం తొమ్మిది సంవత్సరాలుగా పరిపాలించిన ఉద్యమకారులకు న్యాయం చేయాలని తెలంగాణ ఉద్యమకారుడు డాక్టర్ చెరుకు సుధాకర్ వారి నాయకత్వంలో టిఆర్ఎస్ ప్రభుత్వాన్ని నిలదీశాడు కానీ అప్పటి టిఆర్ఎస్ ప్రభుత్వం ఉద్యమకారులను గుర్తించలేదు అదే ఆలోచనలను 2023లో అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఎజెండాలో ఉద్యమకారులను గుర్తిస్తామని వారికి గుర్తింపు కార్డులు ఇస్తామని 250 గజాల ప్లాటిస్తామని వారికి కార్పొరేషన్ ఏర్పాటు చేస్తామని అంచలవారిగా వారిని అభివృద్ధి చేస్తామని ఇప్పటి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు అనేక బహిరంగ సభలలో ఉపన్యాసాలు ఇవ్వడం జరిగినది ఇప్పటికీ కాంగ్రెస్ ప్రభుత్వం గుర్తించలేదు భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు కూడా ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లాడు మరియు తెలంగాణ ఉద్యమకారుల రాష్ట్ర కమిటీ చీమ శ్రీనివాస్ ద్వారా తెలంగాణ ప్రభుత్వ మంత్రివర్గానికి విన్నపించారు ఇలాంటి విషయాన్ని ఏ మంత్రివర్గంలో గాని ప్రభుత్వం ఏర్పడి 12 నెలలు కావస్తున్న ఎక్కడ సంభాషణ రాలేదు తెలంగాణలో ప్రతి నియోజకవర్గంలో ఉద్యమకారులు ఓట్లు వేసి గెలిపించిన ఏ ఒక్క ఎమ్మెల్యే కూడా ఉద్యమకారులను వారి గురించి ఎక్కడ ప్రస్తావని తీసుకురాలేదు అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీలలో ఏ ఒక్కటి అమలు కాలేదు రైతు భరోసా లేదు న్యూట్రిషన్ కిట్టు లేదు దళిత బందు లేదు బీసీ బందు లేదు కల్యాణ లక్ష్మి లేదు తులం బంగారం లేదు మహిళా విద్యార్థులకు ఎలక్ట్రికల్ బైకులు లేవు రైతు బీమా లేదు ఉద్యోగులకు పిఆర్సి లేదు 4000 పింఛన్లు లేదు తులం బంగారం లేదు వికలాంగులకు 6000 పింఛన్ లేదు ఈ ప్రభుత్వం ఇలాంటి వదిలిపెట్టి ఒక దిక్కు హైడ్రా అని మరొక దిక్కు మూసి పరివారం అని ఇలా కాలం గడుపుకుంటూ వస్తూ ఇప్పుడు ఉత్సవాలు జరపడం తెలంగాణ ప్రజలు ఉత్సవాల్లో పాల్గొనాలంటే విడ్డూరంగా ఉందని వారు అంటున్నారు అదే కాకుండా ఇప్పటివరకు తెలంగాణ గ్రామాలలో ఎలాంటి అభివృద్ధి నిధులు కూడా చేపట్టలేదు ఇవన్నీ చేసిన తర్వాతనే తెలంగాణలో ఉత్సవాలు జరిపితే బావుంటుందని తెలంగాణ ప్రజలు భావిస్తున్నారు ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలలో ప్రతి ఒక్కటి నెరవేర్చాలని భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ డిమాండ్ చేస్తుంది.

## మాజీ ఎంపిపి మంచికంటి జనార్దన్ మృతి




ప్రజా గొంతుక న్యూస్ / చౌటుప్పల్

చౌటుప్పల పట్టణ కేంద్రంలోని 12.వ వార్డులో ఉండేటువంటి మంచికంటి జనార్దన్ (నారాయణపురం మాజీ ఎంపీపీ) స్వర్గస్తులైనారు. మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు వారి పార్థివదేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు.ఆయనతోపాటు మంచికంటి భాస్కర్,అడ్వకేట్ తాడూరి పరమేష్,మునుకుంట్ల సత్యనారాయణ,గోషిక రవి, సీనియర్ పాత్రికేయ మిత్రులు రాఘవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షునికి మహిళా కాంగ్రెస్ మండల కమిటీ ఆధ్వర్యంలో ఘన సన్మానం

ప్రజా గొంతుక న్యూస్ / చౌటుప్పల్



చౌటుప్పల్ మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షునిగా నూతనంగా ఎన్నికైన రాచకొండ భార్గవ్ ను మండల మహిళా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు ఢిల్లీ చంద్రకళ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆకుల ఇంద్రసేనారెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షులు బోయ దేవేందర్, సింగిల్ విండో వైస్ చైర్మన్ చెన్నగొని అంజయ్య గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి బత్తుల శ్రీహరి, బద్దం కొండల్ రెడ్డి పెద్దగోని రమేష్ గౌడ్, ఎండి హన్ను బాయ్, బొంగు జంగయ్య గౌడ్,కొమ్ము సుధ ,ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు ఊదరి శ్రీనివాస్, రఫీ బాయ్, కొంతం బుచ్చిరెడ్డి, వీరమల్ల సత్తయ్య గౌడ్, ఆనంద్ గౌడ్, సంతోష్ లింగస్వామి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రవ్యాప్తంగా ఆటోల బంద్

ఆటో యూనియన్ సంఘాలు... ఆటో డ్రైవర్ల జీవనోపాధిని కాపాడాలి..
ఫిట్నెస్ పెండింగ్ చాలాన్లు రద్దుచేయాలి.. ప్రజా గొంతుక న్యూస్/ జమ్మికుంట టౌన్





జమ్మికుంట మండల పరిధిలోని స్థానిక బస్టాండ్ ఏరియా, కొత్తపల్లి మడిపల్లి చౌరస్తా వద్ద శనివారం రోజున, రాష్ట్రవ్యాప్తంగా ఆటోల బందుకు పిలుపునిచ్చిన యూనియన్ సంఘాలు నేడు రాష్ట్రవ్యాప్తంగా ఆటోలను బందు చేస్తూ నిరసనలు వ్యక్తం చేశారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మహాలక్ష్మి ఉచిత బస్సు పథకం ప్రవేశపెట్టి నేటితో సంవత్సరం పూర్తి చేసుకున్న సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా ఆటో కార్మికులు జీవనోపాధి తీవ్రంగా దెబ్బతిన్నదని, ఈ పథకం వలన ఆటో కార్మికుల కుటుంబాలు రోడ్డున పడ్డాయని రాష్ట్రవ్యాప్తంగా మహాలక్ష్మి పథకం ప్రవేశ పెట్టడం వలన నాలుగు లక్షల ఆటో కార్మికులు రోడ్డున పడ్డామని కావున ఇట్టి పథకాన్ని ఆటో డ్రైవర్ల జీవనోపాధిని కాపాడాలని తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా డిసెంబర్ 7వ తేదీ శనివారం రోజున రాష్ట్ర వ్యాప్తంగా ఆటోలను బందు చేసి తెలంగాణ ప్రభుత్వానికి తమ నిరసనలు వ్యక్తం చేశారు. మరియు ఇన్సూరెన్స్ ఫిట్నెస్ పెండింగ్ చాలాన్లు రద్దుచేసి తమకు న్యాయం చేయాలని అలాగే రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో హామీ ఇచ్చిన ప్రకారం 12,000 రూపాయల ఆర్థిక సాయం తక్షణమే మంజూరు చేయాలని వారు డిమాండ్ చేశారు, ఇట్టి నిరసన కార్యక్రమంలో జమ్మికుంట టౌన్ ప్రెసిడెంట్ మారపల్లి శ్రీనివాస్, హుజురాబాద్ నుండి జమ్మికుంట రూటు టౌన్ ప్రెసిడెంట్ గుడ్ల కిట్టయ్య, కొత్తపల్లి ఆటో యూనియన్ ప్రెసిడెంట్ మంథిని శ్రీహరి, వైస్ ప్రెసిడెంట్ ధరుగుల కుమార్, క్యాషియర్ నేరెళ్ల రంజిత్, మరియు డ్రైవర్స్ ఎండి హబీబ్ , కే శ్రీనాథ్, బి మల్లేష్ ఎం సుక్కయ్య, కే.ప్రవీణ్, తదితరులు డ్రైవర్లు పెద్ద ఎత్తున పాల్గొన్నారు...

## నూతన వధూవరులను ఆశీర్వదించినఎమ్మెల్యేకుంభం

వలిగొండ డిసెంబర్ 7 ప్రజా గొంతుక ప్రతినిధి.

వలిగొండ మండల కేంద్రానికి చెందిన మేరు సంఘం మండల అధ్యక్షుడు ఆదమూలం సోమేశ్ మేనకోడలి శనివారం జయశ్రీగార్డెన్ లో ఘనంగా జరిగింది. భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.ఈ వివాహ కార్యక్రమంలో ఆదిమూలం గోపి, ఆదిమూలం రమేష్, రామగిరి, వెంకటేష్,మునగాల వెంకటేష్, పోటీశెట్టి సంతోష్, కీర్తి రాజు,వెంపటి మచ్చగిరి, తదితరులు పాల్గొన్నారు.



## ఉద్యోగ ఉపాధ్యాయ సమస్యలు పరిష్కరించాలి:

తపస్ రాష్ట్ర కార్యదర్శి పబ్బతి శ్రీనాకర్ రెడ్డి
శివంపేట.ప్రజా గొంతుక న్యూస్, డిసెంబర్ 07 :




తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం మెదక్ జిల్లా కార్యవర్గ సమావేశం తూప్రాన్ మండల కేంద్రంలోని నలంద డిగ్రీ కాలేజీలో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తపస్ రాష్ట్ర కార్యదర్శి శ్రీనాకర్ రెడ్డి మాట్లాడుతూ ఉద్యోగ ఉపాధ్యాయ సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం విఫలమైందని, పెండింగ్ మెడికల్ జిపిఎఫ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలని, ప్రభుత్వం మేనిఫెస్టోలో పెట్టిన ప్రకారం సిపిఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని వారు అన్నారు.తపస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నవాత్ సురేష్ మాట్లాడుతూ పెండింగ్ డిఏ లను ప్రకటించాలని, పి ఆర్ సి ని ప్రకటించి, వెంటనే అమలు చేయాలని,డిసెంబర్ 17 వ తేదీ నాడు ఇందిరా పార్క్ వద్ద ధర్నా కార్యక్రమం చేపడుతున్నట్లు ఆయన తెలిపారు .సమగ్ర శిక్ష అభియాన్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని, ప్రభుత్వ పాఠశాలలలో ఖాళీ అయిన స్థానాలను ప్రమోషన్ల ద్వారా నింపాలి అని , ప్రభుత్వ ఉపాధ్యాయులను బోధనేతర పనులకు ఉపయోగించొద్దని, కేజీబీవీ, మోడల్ స్కూల్, గురుకులాలలో ఉన్న ఉపాధ్యాయ సమస్యలు పరిష్కరించాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో తపస్ మెదక్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు జిడ్డి ఎల్లం,చల్లా లక్ష్మణ్ తపస్ రాష్ట్ర కార్యదర్శి దుబాషి భాస్కర్, తపస్ మహిళా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు స్వరూప రాణి, సుజాత, తుప్రాన్ మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు భాను ప్రసాద్, సంతోష్ తపస్ జిల్లా నాయకులు రవీందర్, చక్రవర్తి, వేణు,సుమతి,సంజీవ్, శ్రీకాంత్ రెడ్డి, జ్ఞానేశ్వర్,రాజేశ్వర్,మెట్టు శేఖర్,లక్ష్మీనారాయణ,మల్లేష్, ప్రసాద్ రెడ్డి,శ్రీధర్ రెడ్డి, నరేందర్ గౌడ్,నాగిరెడ్డి,కృష్ణ మూర్తి,ఆంజనేయులు,తులసిరామ్ వివిధ మండలాల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు సిద్ధు,ఉమ్లా నాయక్, నర్సింలు ,నాగిరెడ్డి,ప్రభాకర్,చంద్రయ్య,పోచయ్య, స్వామి, శ్రీనివాస్, కృష్ణ, దుర్గ ప్రసాద్, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# సేవేలక్ష్యంసేవేమార్గంఅందరికి ఆపద్బాంధవుడు కొందరి కోసం కాదు అందరి కోసంపనిచేస్తాను

వేలేరు మాజీ ఉపసర్పంచ్ సద్దాంహుస్సేన్ ప్రజా గొంతుక న్యూస్/ స్టేషన్ ఘణపూర్/ ప్రతినిధి



ఈరోజు మహమ్మద్ చెత్తాభి కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహాయం అందజేసిన వేలేరు మాజీ ఉపసర్పంచ్ సద్దాంహుస్సేన్ వేలేరు మండల కేంద్రంలోని తొమ్మిదవ వార్డుకు చెందిన చెత్తాబి ఇటీవల మరణించకగా ఆ యొక్క నిరుపేద కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేసి ఈరోజు చెత్తాబి బాధిత కుటుంబానికి 50 కేజీల రైస్ బ్యాగు అందజేసి కుటుంబానికి అండగా ఉంటానని భరోసా ఇచ్చిన వేలేరు మాజీ ఉపసర్పంచ్ సద్దాంహుస్సేన్ తోపాటు ఈ పరామర్శలో వేలేర్ కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు కారం శ్రీనివాస్ రెడ్డి, సీనియర్ నాయకులు మాజీ గ్రామ శాఖ అధ్యక్షులు జుర్రు సంపత్, ఎస్సీ సెల్ మండల ప్రధాన కార్యదర్శి అక్కల శంకర్, కనకం, కొండి రాజయ్య, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు గంగుల రణధీర్ రెడ్డి,ప్రధాన కార్యదర్శి మైనార్టీ అధ్యక్షులు అరిఫ్, రఫీ, మోయిజ్, కూరపాటి శ్రీకాంత్, అంకుశావాలి, రజ్జవెల్లి, అజ్జు మియా, యాకూబ్ పాషా, యువజన నాయకులు శ్రీకాంత్, మైనార్టీ కుల సంఘ పెద్దలు కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు..

# గ్రామస్థాయి సీఎం కప్ పోటీలను ప్రారంభించిన వరంగల్ డిసిసి అధికార ప్రతినిధి రవీందర్ రావు

నర్సంపేట డిసెంబర్ 7 ప్రజా గొంతుక




అశోకనగర్ గ్రామలో సైనిక్ స్కూల్ ఆవరణంలో సీఎం కప్ ప్రారంభించిన తక్కల్లపల్లి రవీందర్ రావు ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామస్థాయి యువకులలో బాల బాలికలో ఉండే క్రీడా నైపుణ్యాలను వెలికి తీయడమే ఈ సీఎం కప్ లక్ష్యమని గెలుపోటములు సహజమని గెలిచిన ఓడిన క్రీడా స్ఫూర్తితో ముందుకు వెళ్ళాలి అని అన్నారు ఇట్టి కార్యక్రమంలో డివైస్ ఓ సత్యవాణి ఎంపీడీఓ భారతి ఎంఈఓ శ్రీదేవి సైనిక్ స్కూల్ ప్రిన్సిపాల్ సురేందర్ గ్రామ కార్యదర్శి జనార్దన్ గ్రామ పార్టీ అధ్యక్షులు ఎల్ది శ్రీనివాస్ గౌడ్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ గట్టి సారంగపాణి సొసైటీ డైరెక్టర్ జాడి అచ్యుత్ అయోధ్య నగర్ గ్రామ పార్టీ అధ్యక్షులు గుండ్ల యాకన్న బీసీ సెల్ అధ్యక్షులు కదురు సారయ్య వ్యాయామ ఉపాధ్యాయులు యట రవికుమారు సుభద్ర బొంపల్లి అనిల్ ఎస్సీ సెల్ అధ్యక్షులు జాడి వెంకటేష్ వాడపల్లి రాజు మక్కా వినోద్ నడిపల్లి భారత్ వాడపల్లి రాజు పలువురు కార్యకర్తలు గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు,

# కమ్యూనిస్టుల పోరాట ఫలితమే. భారతదేశానికి స్వాతంత్రం

. సిపిఐ వలిగొండ డిసెంబర్ 7
ప్రజా గొంతుక ప్రతినిధి.



వలిగొండ మండలంలోని నర్సాపురం గ్రామ శాఖ సమావేశం శాఖ కార్యదర్శి నార్కట్పల్లి మచ్చగిరి అధ్యక్షతన నిర్వహించారు ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా సిపిఐ మండల కార్యదర్శి పోలెపాక యాదయ్య హాజరై మాట్లాడుతూభారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ 100 సంవత్సరాల వసంతోత్సవాలను మండల కేంద్రంలో గ్రామాలలో ఘనంగా నిర్వహించాలని అన్నారు భారతదేశంలో బ్రిటిష్ సామ్రాజ్యానికి వ్యతిరేకంగా సోషలిస్టు,కమ్యూనిస్టు భావాలను వ్యాప్తి చేసి ప్రజల్ని చైతన్యపరచి భారతదేశానికి స్వతంత్రం కొరకు పోరాటాలు నిర్వహించారని అన్నారు అదేవిధంగా తెలంగాణ సాయుధ పోరాటంలో కమ్యూనిస్టులు చేసిన త్యాగాలు ఎంతో గొప్ప వని అన్నారు తెలంగాణ మలిదశ ఉద్యమంలో తెలంగాణ రాష్ట్ర సాధన కొరకు మొట్టమొదటిగా భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ అంగీకారం తెలియజేసినదని అన్నారు. పార్టీ బలోపేతానికి సభ్యులందరూ కృషి చేయాలని అన్నారు ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు ఎల్లంకి మహేష్, ఏఐవైఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి మహమ్మద్ నయీమ్, శాఖ సభ్యులు వడ్డేపల్లి లక్ష్మమ్మ, కూరెళ్ళ దేవేందర్, యాదయ్య, చందు, తదితరులు పాల్గొన్నారు

# పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే కడియం శ్రీహరి

ప్రజా గొంతుక న్యూస్ /స్టేషన్ ఘణపూర్/ ప్రతినిధి



చిల్పూర్ మండలం, లింగంపల్లి గ్రామంలో 25 లక్షల రూపాయలతో గ్రామపంచాయతీ భవన నిర్మాణం, 12 లక్ష రూపాయలతో అంగన్వాడి భవన నిర్మాణం, 20 లక్షల రూపాయలతో అంతర్గత సి.సి రోడ్డు నిర్మాణ పనులకు మాజీ ఉప ముఖ్యమంత్రి స్టేషన్ ఘనపూర్ శాసన సభ్యులు కడియం శ్రీహరి శంకుస్థాపన చేశారు.రైతు సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని మాజీ ఉపముఖ్యమంత్రి స్టేషన్ ఘనపూర్ శాసన సభ్యులు కడియం శ్రీహరి అన్నారు శనివారం చిల్పూర్ మండలం, లింగంపల్లి గ్రామంలో 25 లక్షల రూపాయలతో గ్రామపంచాయతీ భవన నిర్మాణ పనులకు 12 లక్ష రూపాయలతో అంగన్వాడి భవన నిర్మాణం 20 లక్షల రూపాయలతో అంతర్గత సి.సి రోడ్డు నిర్మాణ పనులకు ఏమీ లేవు కడియం శ్రీహరి శంకుస్థాపన చేశారు అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన మొదటి ఏడాదిలోనే 25 లక్షల మంది రైతు కుటుంబాలకు 21 వేల కోట్ల రూపాయల మేరకు రుణమాఫీ చేసిన చరిత్ర దేశంలోనే ఏదైనా రాష్ట్రం ఉందంటే అది తెలంగాణ ప్రజా ప్రభుత్వం మాత్రమేనని ఎమ్మెల్యే స్పష్టం చేసారు. అంతేకాకుండా 55వేల మంది నిరుద్యోగులకు ఏడాదికాలంలోనే ఉద్యోగ నియమాక పత్రాలను అందజేసిన ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అన్నారులింగంపల్లి గ్రామం అంటే తనకు ప్రత్యేక అభిమానం ఉందని ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు ఏడాదిలోపు గ్రామపంచాయతీ భవన నిర్మాణం పూర్తిచేసుకుని ప్రారంభించుకోబోతున్నామని వెల్లడించారు వచ్చే వర్షాకాలం లోగా పంట సాగుకు లిఫ్ట్ ఇరిగేషన్ పనులను పూర్తి చేసి గోదావరి జలాలను అందిస్తానన్నారు వచ్చే జూలై మాసానికల్లా లింగంపల్లి చెరువులను నింపే బాధ్యత తనదని పేర్కొన్నారు వేలేరు నుండి కొమ్మగుట్ట మీదగా లింగంపల్లి శ్రీపతిపల్లి గ్రామాలకు డబుల్ రోడ్డు నిర్మాణ పనులకు త్వరలోనే మంజూరు వస్తుందని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నియోజకవర్గానికి 3,500 ఇందిరమ్మ ఇండ్లను మంజూరు ఇస్తుందని అన్నారు. బడుగు బలహీన వర్గాలు నిరుపేదలు ఎక్కువగా ఉన్న స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గానికి అదనంగా మరో 2,500 ఇందిరమ్మ ఇండ్లను మంజూరు ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరడం జరిగిందని అన్నారు. త్వరలో మొత్తం 6,500 ఇండ్లను నియోజకవర్గంలోని నిరుపేదలకు అందిస్తామని తెలిపారు. లింగంపల్లి గ్రామంలో త్వరలోనే మహిళ కమిటీ హాల్, యాదవ్ కమిటీ హాల్ తోపాటు మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని వెల్లడించారు. రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి పనులను చూసి ఓర్వలేని బిజెపి, బీఆర్ఎస్ పార్టీలు చౌకబారు విమర్శలు చేస్తున్నాయని అన్నారు రాబోయే రోజుల్లో లింగపల్లి గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు నాయకులు అధికారులు తదితరులు పాల్గొన్నారు...

# యువజన కాంగ్రెస్ కరీంనగర్ జిల్లా కార్యదర్శిగా ఎన్నికైన గంగారపు మహేష్

శాలువాతో సత్కరించి అభినందించిన కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఒడితల ప్రణవ్ బాబు.
ప్రజా గొంతుక న్యూస్/జమ్మికుంట టౌన్



ఇటీవల తెలంగాణ రాష్ట్రంలో జరిగిన యువజన కాంగ్రెస్ ఎన్నికలలో ఇల్లంతకుంట మండల కేంద్రానికి చెందిన గంగారపు మహేష్ కరీంనగర్ జిల్లా కార్యదర్శిగా ఎన్నికయ్యారు కాంగ్రెస్ పార్టీ హుజురాబాద్ నియోజకవర్గ ఇన్చార్జ్ ఒడితల ప్రణవ్ బాబును ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు ఈ సందర్భంగా ఒడితల ప్రణవ్ బాబు గంగారపు మహేష్ ను శాలువతో సత్కరించి అభినందించారు ఈ సందర్భంగా ప్రణవ్ బాబు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో కష్టపడి పనిచేసిన వాళ్లకు తప్పకుండా గుర్తింపు ఉంటుంది అనేదానికే ఉదాహరణ గంగారపు మహేష్ అని ఉన్నారు యువజన కాంగ్రెస్ కరీంనగర్ జిల్లా కార్యదర్శి గంగారపు మహేష్ మాట్లాడుతూ తను కొన్ని సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం అహర్నిశలు కష్టపడుతున్నానని కాంగ్రెస్ పార్టీ అనుబంధ విభాగమైన ఎన్ ఎస్ యు ఐ లో విద్యార్థుల సమస్యలపై గత కొన్ని సంవత్సరాలుగా పోరాటం చేశానని మొన్న జరిగిన యువజన కాంగ్రెస్ ఎన్నికలలో పోటీచేసి కరీంనగర్ జిల్లా కార్యదర్శిగా ఎన్నికయ్యానని తన ఎన్నికకు సహకరించిన వారికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు కాంగ్రెస్ పార్టీ హుజరాబాద్ నియోజకవర్గ ఇన్చార్జి ఒడితల ప్రణవ్ బాబు ఆధ్వర్యంలో హుజురాబాద్ నియోజకవర్గంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకువెళ్లడం తో పాటు యువజన కాంగ్రెస్ బలోపేతానికి తన వంతుగా కృషి చేస్తానని అన్నారు.

# బస్సు షెల్టర్ ను ప్రారంభించిన కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం. షాలేం రాజు

ప్రజా గొంతుక న్యూస్ డిసెంబర్ 7/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా




(రామవరం) కొత్తగూడెం ఏరియాలోని జే.వి.ఆర్.ఓ.సి మరియు కిష్టారం ఓసి లలో పనిచేయుచున్న కార్మికులు రామవరం మరియు చుట్టుపక్కల పరిసర ప్రాంతాలలో నుండి నుండి డైలీ అప్ అండ్ డౌన్ రోడ్డు మార్గం ద్వారా బస్సులలో ప్రయాణం చేస్తున్నారు. వారి అవసర నిమిత్తము అలాగే చుట్టుపక్కల నివసిస్తున్న ప్రజలు మాతా శిశు ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చి వెళ్లేటప్పుడు వాహనాలను ఎక్కే వరకు రెస్ట్ షెల్టర్ లేక ఇబ్బంది పడుతున్నారని అలాగే ఎండాకాలంలో, వర్షాకాలంలో కానీ ఎటువంటి ఇబ్బంది లేకుండా ఉండే విధంగా నిర్మించిన బస్సు షెల్టర్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా జి.ఎం మాట్లాడుతూ రామవరం మరియు చుట్టుపక్కల పరిసర ప్రాంతాలలో నివాసం ఉంటూ రోడ్డు మార్గం ద్వారా బస్సుల యందు డైలీ అప్ అండ్ డౌన్ చేస్తున్న కార్మికుల నిమిత్తం ఈ బస్సు షెల్టర్ ను నిర్మించడం జరిగిందన్నారు. అలాగే ఈ యొక్క నిర్మాణం త్వరితగతిన పూర్తిచేసిన ఎజిఎం (సివిల్) సిహెచ్. రామకృష్ణ మరియు వారి బృందాన్ని అభినందించడం జరిగింది.ఉద్యోగులు డైలీ అప్ అండ్ డౌన్ చేస్తున్నప్పుడు వర్షాకాలం మరియు ఎండాకాలంలలో వారు బస్ వచ్చేవరకు అలాగే చుట్టుపక్కల నివసిస్తున్న ప్రజలు మాతా శిశు ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చి వెళ్లేటప్పుడు వాహనాలను ఎక్కే వరకు ఉండుటకు ఎటువంటి షెల్టర్ లేనందున ఉద్యోగస్తులు, చుట్టుపక్కల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని పాత్రికేయ మిత్రుల ద్వారా తెలిసిన వెంటనే జిఎం సివిల్ అధికారులను త్రీ ఇంక్లైన్ నందు బస్సు షెల్టర్ నిర్మించుటకు అనువైన స్థలమును గుర్తించి బస్సు షెల్టర్ ను నిర్మించవలసిందిగా ఆదేశించడం జరిగిందని అందుకు అనుగుణంగా సివిల్ అధికారులు త్రీ ఇంక్లైన్ మాతా శిశు ప్రభుత్వ ఆసుపత్రి ఎదురుగా ఉన్న ఈ స్థలమునందు గుర్తించి త్వరితగతిన షెడ్ నిర్మాణమును పూర్తి చేయడం జరిగిందని అన్నారు. అలాగే సింగరేణి నందు కొత్తగూడెం ఏరియా అత్యధికంగా బొగ్గు ఉత్పత్తి చేస్తుందన్నారు. ఉద్యోగులందరూ జీరో యాక్సిడెంట్ తో మరియు రక్షణతో కూడిన బొగ్గు ఉత్పత్తి, రవాణా చేసి మనకు నిర్దేశించిన లక్ష్యాన్ని చేరుకోవాలని ఆదేశించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం ఏరియా జిఎం గారితో పాటు కొత్తగూడెం ఏరియా ఏఐటీయూసీ బ్రాంచ్ సెక్రటరీ వి మల్లికార్జునరావు, ఐఎన్టీయూసీ ప్రతినిధి గౌస్, అధికారుల సంఘం ప్రతినిధిగా కే.శేషశ్రీ, ఎస్ ఓ టు జి ఎం జీవి కోటిరెడ్డి, ఎజిఎం (సివిల్) సిహెచ్ రామకృష్ణ, డిజిఎం (పర్సనల్) బి. శివ కేశవరావు, అధికారులు ఎన్.యోహన్, ఎం.వెంకటేశ్వరరావు, టి.సత్యనారాయణ, బి.మాధవ్, కరిముల్లా, ఎం. మురళి, వి.శ్రీనివాసరావు, అచ్యుతరామయ్య మరియు ఇతర అధికారులు, సిబ్బంది, కాంట్రాక్ట్ కార్మికులు, మాతా శిశు ఆసుపత్రి లోని సిబ్బంది పాల్గొన్నారు.

# మానవ జన్మలో దైవ సేవ తో పాటు మానవసేవ కూడా ప్రతి ఒక్కరు చేయాలి

ప్రజా గొంతుక న్యూస్ / చౌటుప్పల్





చౌటుప్పల్ మండల కేంద్రం లో శనివారం నాడు అయ్యప్ప దేవాలయంలో అన్న ప్రసాద వితరణను పాలడుగు వెంకటేశం గుప్తా - రజిత కుమారుడు సాత్విక్ జన్మదినోత్సవం మరియుముద్వా సుదీర్ - డాక్టర్ ప్రియాంక దంపతులు వారి కూతురు జస్రత జన్మదినోత్సవం సందర్భంగా వారి కుటుంబ సభ్యులు అన్నప్రసాద వితరణ నిర్వహించినారు. ఈ సందర్భంగా దేవాలయంలో ప్రత్యేక పూజలు చేసి వేద పండితులతో ఆశీర్వాదం తీసుకున్నారు.అన్నప్రసాద వితరణ దాతలు మాట్లాడుతూ ఈ ప్రకృతిని సృష్టించిన భగవంతుడు ఎంతో గొప్పవాడు భగవంతుడు చూస్తలేడు అని మానవ జన్మలో మనం ఎన్నో తప్పులు చేస్తుంటాము మనలను నడిపిస్తున్నదే ఆ భగవంతుడని మర్చిపోతున్నాం ఏదో ఒక రోజు ఆ భగవంతుడు మన చేసిన తప్పులకు ప్రతిఫలం తప్పక చూపిస్తాడు అందువలనే మనం దైవం మార్గంలో నడుస్తూ మంచిని స్వీకరిస్తూ చెడును ద్వేషిస్తూ మంచి మార్గంలో నడవాలని దైవ సేవతో పాటు మానవసేవ చేయాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో దేవాలయం అధ్యక్షుడు కామిశెట్టి భాస్కర్ గురుస్వామి వ్యవస్థాపక అధ్యక్షులు బొబ్బిళ్ళ మురళి గురుస్వామి గురుస్వాములు తుర్పటి శంకర్ చింతల సాయిలు దేవరపల్లి గోవర్ధన్ రెడ్డి కామిశెట్టి చంద్రశేఖర్ అంతటి రాముగౌడ దాచేపల్లి శ్రీనివాస్ నాంపల్లి శ్రీను గుర్రం వెంకటేశం సుక్క సుదర్శన్ పెద్దగోని రమేష్ గౌడ్ ఉస్కగుల నాగరాజుగౌడ్ కోడేం రాములు పబ్బు కుమార్ బొరేం దయాకర్ రెడ్డి తిరందాసు జగన్నాథం కుంటల శశికాంత్ పల్సం రాజేష్ గౌడ్ పాశం కృష్ణ పాలమకుల అశోక్ కేతరాజు మహేష్ దోర్నాల పాండు కడారి నరసింహ శ్రీను అనిల్ తదితరులు పాల్గొన్నారు

## వెలమలను కించపరిచిన వీర్లపల్లి శంకర్ వెంటనే క్షమాపణ చెప్పాలి...

జమ్మికుంట పోలీస్ స్టేషన్లో స్థానిక తహసిల్దార్ కు ఫిర్యాదు...
ప్రజా గొంతుక న్యూస్/జమ్మికుంట టౌన్



షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్,వెలమ కులాన్ని కించపరుస్తూ నాన రకాలుగా దూషించడంతో, కరీంనగర్ జిల్లా జమ్మికుంట పట్టణంలోని మున్సిపల్ చైర్మన్ తక్కళ్లపల్లి రాజేశ్వరరావు, నివాసంలో శనివారం రోజున ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వెలమ సంఘం, తక్కళ్లపల్లి రాజేశ్వరరావు, పోల్నినేని సత్యనారాయణ రావు, సంపత్ రావు,లు మాట్లాడుతూ ఎమ్మెల్యే శంకర్, చేసిన వ్యాఖ్యలకు జమ్మికుంట పోలీస్ స్టేషన్లో, తాసిల్దార్ కు ఎమ్మెల్యే శంకర్ పై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేశామని అన్నారు. ఈ సందర్భంగా వెలమ కులాన్ని దూషించిన షాద్నగర్ ఎమ్మెల్యే శంకర్, తక్షణమే క్షమాపణ చెప్పి, తన పదవికి రాజీనామా చేయాలని లేనియెడల వెలమ కులస్తుల నుండి తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని జమ్మికుంట పట్టణ మండల వెలమ సంఘం నాయకులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తక్కళ్లపల్లి రాజేశ్వరరావు,పోలినేని సత్యనారాయణ రావు, పుల్లూరి సంపత్ రావు, మనోహర్ రావు,గోపాల్ రావు, రవీందర్ రావు,లింగారావు, రాజు రావు,తిరుపతిరావు, శ్రీనివాసరావు,రాజేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు..




## సమగ్ర శిక్ష ఉద్యోగులకు సీఎం ఇచ్చిన హామీని నెరవేర్చాలి.

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి: నాగార్జున సాగర్ నియోజక వర్గం: డిసెంబర్:07

నల్లగొండ జిల్లా సమగ్ర శిక్ష ఉద్యోగులకు సీఎం ఇచ్చిన హామీని నెరవేర్చాలి. ఈరోజు మండల వనరులకేంద్రం హాలియానందు సమగ్ర శిక్ష ఉద్యోగులు చేపట్టిన రిలే నిరాహార దీక్ష శిబిరంలోవారి యొక్క న్యాయమైన కోరికలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల హామీలలో ఇచ్చినటువంటి వాగ్దానాన్ని నెరవేర్చాలని సమగ్ర శిక్ష ఉద్యోగులకు మరియు కేజీబీవీ ఉద్యోగులకు మినిమం టైం స్కేల్ వర్తింప చేయాలనిదీక్షా శిబిరానికి సంఘీభావం తెలుపుతూ టీఎస్ యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటేశం ,ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారుఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు రవీందర్ ,ప్రధాన కార్యదర్శి సయ్యద్ మియా, ఉపాధ్యక్షులు ఎం సునీత,కట్ట మధు, సమగ్ర శిక్ష ఉద్యోగులు ప్రవీణ,స్రవంతి,గోవింద్,రేష్మ పాల్గొన్నారు




## ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి

రాయికల్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు ప్రజా గొంతుక న్యూస్ రాయికల్

షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్,వెలమ కులాన్ని కించపరుస్తూ నాన రకాలుగా దూషించడంతో, శనివారం రోజున జగిత్యాల జిల్లా రాయికల్ మండల వెలమ సంఘం కోశాధికారి దుగ్యాల రమాపతి రావు మాట్లాడుతూ ఎమ్మెల్యే శంకర్, చేసిన వ్యాఖ్యలకు రాయికల్ పోలీస్ స్టేషన్లో ఎమ్మెల్యే శంకర్ పై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేశామని అన్నారు. ఈ సందర్భంగా వెలమ కులాన్ని దూషించిన షాద్ నగర్ ఎమ్మెల్యే శంకర్ తక్షణమే క్షమాపణ చెప్పి, తన పదవికి రాజీనామా చేయాలని లేనియెడల వెలమ కులస్తుల నుండి తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని రాయికల్ పట్టణ మండల వెలమ సంఘం నాయకులు డిమాండ్ చేశారు ఇందులో సంఘం సభ్యులు జకీలేటి హరీష్ రావు, సంతోష్ రావు ,రవీందర్ రావు,రాజశేఖర్ రావు, సతీష్ రావు, యాచమనేని శ్రీనివాస్ రావు, సాగర్ రావు, లక్ష్మణరావు, రత్నాకర్ రావు, వేణు రావు, జీవన్ రావు తదితరులు పాల్గొన్నారు..

## కల్వకుంట్ల కవిత ను కలిసిన పుల్లూరి మౌనిక్

ప్రజాగొంతుక న్యూస్ : బెల్లంపల్లి ప్రతినిధి, డిసెంబర్ 07 :



తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ను కలిసిన మంచిర్యాల జిల్లా నాయకుడు పుల్లూరి మౌనిక్, కవిత మాట్లాడుతూ బెల్లంపల్లిలో బిఆర్ఎస్ కార్యక్రమాలకు చురుకుగా పాల్గొంటున్నావు అని మౌనిక్ ని అభినందించారు అనంతరం రాబోయే రోజుల్లో జాగృతి ని జిల్లాలో బలోపేతం చేయడం పై చర్చించరాని తెలిపారు

## రాష్ట్ర స్థాయి వైజ్ఞానిక ప్రదర్శనకు ఎంపికైన కుమ్మరి పల్లి పాఠశాల ప్రధానోపాధ్యాయులు

ప్రజా గొంతుక న్యూస్ రాయికల్




జగిత్యాల లోని పురాతన ఉన్నత పాఠశాలలో గత రెండు రోజులుగా జరుగుతున్న జిల్లా స్థాయి వైజ్ఞానిక ప్రదర్శనలో రాయికల్ మండలంలోని కుమ్మరిపల్లె ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు కడకుంట్ల అభయ్ రాజ్ బోధనోపకరణాల విభాగంలో ఉత్తమ ప్రతిభ కనబరిచి ప్రథమ బహుమతి సాధించి రాష్ట్ర స్థాయి వైజ్ఞానిక ప్రదర్శనకు ఎంపికై జగిత్యాల నియోజకవర్గ ఎమ్మెల్యే సంజయ్ కుమార్ , డి సి ఎం ఎస్ చైర్మన్ ఎల్లాల శ్రీనివాస్ రెడ్డి, జిల్లా విద్యాశాఖాధికారి రాము గార్ల చేతుల మీదుగా ప్రశంసా పత్రం, జ్ఞాపిక అందుకోవడం జరిగింది. ఈ సందర్భంగా అభయ్ రాజ్ ను మండల విద్యాధికారి శ్రీపతి రాఘవులు గారు, పీఆర్ టీయూ జిల్లా అధ్యక్షుడు ఆనందరావు ప్రధాన కార్యదర్శి అమర్ నాథ్ రెడ్డి , రాష్ట్ర బాధ్యులు పొన్నం రమేష్, మండల అధ్యక్షులు అంతడుపుల గంగారాజం, ప్రధాన కార్యదర్శి రాపర్తి నర్సయ్య తదితరులు అభినందించారు.

## ఇటిక్యాల ఉన్నత, ప్రాథమిక పాఠశాలల మధ్యాహ్న భోజనం పరిశీలించిన తహశీల్దార్

ప్రజాగొంతుక న్యూస్ రాయికల్



రాయికల్ మండలంలోని ఇటిక్యాల లో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ల మధ్యాహ్న భోజనాన్ని రాయికల్ తహశీల్దార్ యం.ఎ. ఖయూమ్ పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. మధ్యాహ్న భోజన రికార్డులను, బియ్యం నిల్వ ఉంచిన రూంకు ను పరిశీలించారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెడుతున్న మధ్యాహ్న భోజన పథకాన్ని పకడ్బందీగా అమలు చేయాలని అన్నారు. మధ్యాహ్న భోజన అమలు పై విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం పిల్లలతో కలిసి మధ్యాహ్న భోజనాన్ని రుచిచూసి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు సీమలదారి సదాశివ్, టి.వై.ఎం.ఎస్.యు రాష్ట్ర శాఖ అధ్యక్షులు వేల్పుల స్వామి యాదవ్ , టి. నరేష్, ప్రమీల, జియావుద్దీన్, హన్మంతరావు, ఎద్దండి రమేష్ రెడ్డి, స్వర్ణలత, శ్రీలత, నీరజ, నాగలక్ష్మి, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

## చండిలో ఆర్థిక సహాయం అందజేసిన నవీన్ గుప్తా.



శివంపేట. ప్రజా గొంతుక న్యూస్, డిసెంబర్ 7:

మెదక్ జిల్లా. శివంపేట మండలం, చండి గ్రామంలో నిజ్జని చంద్రయ్య అనారోగ్యంతో మరణించినందున వారి కుటుంబని పరామర్శించి 5,000 వేల రూపాయలు, మరియు నిజ్జని శ్రీకాంత్ ప్రమాదానికి గురైన విషయం తెలుసుకోని వారి కుటుంబాని పరామర్శించి 5,000 వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేసిన మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పులిమామిడి నవీన్ గుప్తా. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ నారాగౌడ్, వెంకట్ రెడ్డి, బలవంత్ రెడ్డి, సతీష్ గౌడ్, ఈసారపు రాజు గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఆంజనేయ స్వామి ఆలయంలో వ్రతాలు.


శివంపేట. ప్రజా గొంతుక న్యూస్,డిసెంబర్ 07 :



మెదక్ జిల్లా. శివంపేట మండలం, చిన్న గొట్టిముక్కుల గ్రామ పరిధిలోని ప్రముఖ ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన చాకరిమెట్ల శ్రీ సహకార ఆంజనేయ స్వామి క్షేత్రంలో శనివారం ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయ వ్యవస్థాపక చైర్మన్ ఆంజనేయ శర్మ, ఈవో శ్రీనివాస్ ఆధ్వర్యంలో పూజా కార్యక్రమాలతో పాటు,సామూహిక సత్యనారాయణ వ్రతాలు నిర్వహించారు. భక్తులు పెద్ద ఎత్తున పాల్గొనగా,అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

## గుర్రంపాడులో బిఆర్ఎస్ నాయకుల అరెస్ట్

ప్రజా గోంతుక న్యూస్ గుర్రంపోడు




గుర్రంపోడు మండల బిఆర్ఎస్ అధ్యక్షుడు నాగులవంచ తిరుపతిరావు ఆధ్వర్యంలో నల్గొండ జిల్లాలో సీఎం రేవంత్ రెడ్డి పర్యటన అడ్డుకునేందుకు బయలుదేరిన బిఆర్ఎస్ నాయకులను శనివారం పోలీసులు అడ్డుకొని ముందస్తు అరెస్టు చేశారు ఈ సందర్భంగా తిరుపతిరావు మాట్లాడుతూ అరెస్టులతో ప్రతిపక్షాల గొంతు నొక్కలేరని పరిపాలన చేతకాక టిఆర్ఎస్ నాయకుల పై విమర్శలు చేస్తూ పబ్బం గడుపుతున్నారని అన్నారుసంవత్సర కాలంగా ప్రజలకు చేసింది ఏమీ లేదని పోలీసులను అడ్డుపెట్టుకొని విపక్షాల గొంతు నొక్కుతున్నారని విమర్శించారు అరెస్ట్ అయిన వారిలో మండల సీనియర్ నాయకులు మేకల వెంకటరెడ్డి పిఎసిఎస్ వైస్ చైర్మన్ పామనగుండ్ల వెంకన్న గౌడ్ కె రాములు షేక్ సిరాజ్ వెలుగు శంకర్ ఆవుల కృష్ణ వనమాల మహేందర్ కొండ్రపల్లి గిరి లింగయ్య సాంబయ్య తదితరులు పాల్గొన్నారు

## కాశీ,అయోధ్య నృత్య నీరాజనంలో బెల్లంపల్లి నటరాజ డ్యాన్స్ అకాడమి విద్యార్థులు

ప్రజాగొంతుక న్యూస్ : బెల్లంపల్లి ప్రతినిధి, డిసెంబర్ 07:


మంచిర్యాల జిల్లా బెల్లంపల్లికి చెందిన నటరాజ డ్యాన్స్ అకాడమి నృత్య విద్యార్థులు ఈ నెల 4వ తేదిన జరిగిన సనాతన సాంస్కృతిక సంస్థ వారు కాశీ అస్సి ఘాట్ లో నిర్వహించిన కాశీ విశ్వేశ్వరుని నృత్య నిరాజనంలో, హనుశ్రీ, శ్రీనికా రాజ్,ల శ్రీ ఆశ్వీ, శ్రీనిక , షణ్ముఖ ప్రియ, అక్ష్యయని, లక్ష్మి వర్షిణి, సాయి మనుజ్ఞ, శ్రీ వర్షిణి, హన్విక , వైష్ణవి అను విద్యార్థులు పాల్గొన్నారు. 7 వ తేదిన అయోధ్యా లో జరిగిన ఆ సీతారాముని నృత్య నిరాజనం లో ఈ చిన్నారులు పాల్గొని వారి రామాయణ నృత్యంతో అలరించారు. ఈ కార్యక్రమం లో బెల్లంపల్లి కోర్టు జడ్జి ముకేష్, మాలోతు నవీన్, నృత్య గురువు అర్చన జయప్రకాశ్,విద్యార్థుల తల్లీ దండ్రులు పాల్గొన్నారు. వీరిని మంచిర్యాల జిల్లా నృత్య కళా సమాఖ్య అధ్యక్షులు రాకం సంతోష్,టెక్నో డ్యాన్స్ అకాడెమీ మాస్టర్ హనుమండ్ల మధు అభినందించారు.





## శబరిమల మహాపాదయాత్ర పూర్తి చేసుకున్న అయ్యప్ప స్వాములు

ప్రజా గొంతుక న్యూస్ రాయికల్



శబరిమల మహాపాదయాత్ర పూర్తయిన సందర్భంగా రాయికల్ పట్టణం నుండి బయలుదేరిన అయ్యప్ప భక్తులు విజయవంతంగా తమ యాత్రను ముగించారు. ఈ మహాపాదయాత్రను ప్రతి ఏడాది శబరిమల ఆలయాన్ని సందర్శించేందుకు భక్తులు నిర్వహిస్తారు. ఈ యాత్రలో అయ్యప్ప భక్తులు కఠిన నియమాలను పాటిస్తూ, భక్తి, భవ్యతలతో ముందుకు సాగుతారు. రాయికల్ పట్టణం నుండి ప్రారంభమైన ఈ యాత్రలో భక్తులు పాల్గొన్నారు. 1250 కిలోమీటర్ల దూరం కాలినడకన నడిచి, వారు శబరిమల అయ్యప్ప స్వామిని దర్శించుకుని,తమ మొక్కులను తీర్చుకున్నారు. ఈ సందర్భంగా ఐదోసారి దీక్షను ధరించిన రామాజీపేట గ్రామానికి చెందిన మామిడిపల్లి లక్ష్మణ్ మాట్లాడుతూ... ఆత్మీయత, ఆధ్యాత్మికతతో కూడిన ఈ యాత్ర భక్తుల జీవితాలలో ప్రాముఖ్యమైన సందర్భంగా నిలుస్తుందనీ,ఈ మహాపాదయాత్ర సందర్భంగా భక్తులు అయ్యప్ప మాలలు ధరించి,కష్టనష్టాలను తట్టుకొని పాదయాత్ర కొనసాగించారనీ,ఈయాత్ర భక్తులకు ఆధ్యాత్మిక శాంతి, ఆత్మానందం కలిగించిందని అన్నారు.

## అయ్యప్ప స్వామి ఇరుముడి కార్యక్రమంలో పాల్గొన్న గోపాల్ రెడ్డి ..

ప్రజా గొంతుక న్యూస్ గుర్రంపోడు..

గుర్రంపోడు మండలం ఉట్టపల్లి గ్రామానికి చెందిన మల్లోజు నాగార్జున చారి హైదరాబాదులోని శివాలయంలో అయ్యప్ప మాల వేసుకుని శనివారం ఇరుముడి కట్టుకొని శబరి యాత్ర బయలుదేరుతున్నాడు సమాచారం తెలుసుకున్న బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు పాశం గోపాల్ రెడ్డి అయ్యప్ప పూజలో పాల్గొన్నారు అనంతర స్వాములకు పాదా నమస్కారాలు చేశారు ఈ కార్యక్రమంలో అయ్యప్ప స్వాములు భక్తులు పాల్గొన్నారు



## రైతులకు సన్న రకం వడ్లకు బోనస్ డబ్బులు అందిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం.

శివంపేట. ప్రజా గొంతుక న్యూస్, డిసెంబర్ 07:



మెదక్ జిల్లా. శివంపేట మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పులిమామిడి నవీన్ గుప్తా, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర రైతాంగం పండించిన సన్న రకం వడ్లకు, కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించిన హామీ ప్రకారం క్వింటలకు అదనంగా 500 రూపాయల ప్రోత్సాహం ఇస్తున్నందున హర్షించదగ్గ విషయం. రైతుల ముఖాలలో ఆనందం చూడడమే కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ లక్ష్యమని,పంట పండించిన రైతుకు ప్రోత్సాహం అందించాలని ముఖ్య ఉద్దేశం. గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కొండలకి గుట్టలకి పంట పండించని వారికి డబ్బులు వేస్తే, కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం వడ్లు కాంటా పెట్టిన 24 గంటల్లోనే నేరుగా రైతుల ఖాతాల్లో డబ్బులు జమ చేయడం జరుగుతుంది. రైతులకు అన్ని విధాలుగా న్యాయం చేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి రాష్ట్ర రైతాంగం తరఫున, కాంగ్రెస్ పార్టీ తరఫున, ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్న నవీన్ గుప్త. కాంగ్రెస్ పార్టీ అంటేనే ప్రజా ప్రభుత్వమని అన్నారు.

## త్యాగాల ఫలితమే తెలంగాణ రాష్ట్రం

సంగిశెట్టి క్రిస్టఫర్ భువనగిరి డిసెంబర్ 7 ప్రజా గొంతుక ప్రతినిధి



త్యాగాల పునాదుల మీద ఏర్పడ్డ తెలంగాణ రాష్ట్రంలో నేటి వరకు త్యాగాలు చేసిన ఉద్యమకారులను గుర్తించకపోవడం దుర్మార్గమని మలిదశ ఉద్యమకారుడు సంగిశెట్టి క్రిస్టఫర్ ఆవేదన వ్యక్తం చేశారు. త్యాగాల ఫలితమే తెలంగాణ రాష్ట్రం అన్నారు మరి త్యాగాల పునాదుల మీద ఏర్పడ్డా రాష్ట్రంలో ఉద్యమకారుల త్యాగాలను ఎందుకు గుర్తించడం.లేదని ఆయన ప్రశ్నించారు. అనేకమంది ఉద్యమకారులు పోలీసుల లాఠీ దెబ్బలు తిని జైలు జీవితాలను గడిపి నష్టపోయిన ఉద్యమకారులను ఝార?ండ్ రాష్ట్రంలో గుర్తించినట్లుగానే మన రాష్ట్రంలో గుర్తించి వెంటనే ఉద్యమకారులకు 25వేల రూపాయల పెన్షన్ 250 గజాలు ఇంటి స్థలం ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చి ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు



## వేదమంత్రోచ్ఛారణతో సుబ్రహ్మణ్య షష్టి వేడుకలు

ప్రజా గొంతుక ప్రతినిధి : శాయంపేట నవంబర్ 07

హనుమకొండ జిల్లా శాయంపేట మండల కేంద్రంలోని శ్రీ శివమార్కండేయ,శ్రీ వెంకటేశ్వర ఆలయ సముదాయాలలో శనివారం సుబ్రహ్మణ్య షష్టిని పురస్కరించుకొని ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఆలయ అర్చకులు మార్తా రాజ్ కుమార్ వేదమంత్రోచ్ఛారణల మధ్య నాగేంద్ర స్వామికి పంచామృత అభిషేకాలు, అర్చనలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం భక్తులకు సుబ్రహ్మణ్య షష్టి విశిష్టతను వివరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ బాసాని సూర్య ప్రకాష్, భక్తులు పాల్గొన్నారు.

## దొంతి గోశాలకు పశుగ్రాసం అందజేసిన వెంకట్రామిరెడ్డి .

శివంపేట. ప్రజా గొంతుక న్యూస్, డిసెంబర్ 07 :




మెదక్ జిల్లా. శివంపేట మండలం, దొంతి గ్రామంలోని శ్రీ వేణుగోపాల స్వామి దేవాలయ గోశాలకు 10,000 వేల రూపాయల విలువ గల గడ్డిమోపులను అందజేసిన ప్రజా సేవకులు శివంపేట మండల పాక్స్ చైర్మన్ వెంకట్రామిరెడ్డి అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో గోశాల నిర్వాహకులు చిగుళ్లపల్లి శ్రీనివాస్ గుప్తా,మరియు కాంగ్రెస్ పార్టీ భాన గారి శ్రీనివాస్, మాజీ జెడ్పిటిసి లక్ష్మీ కాంతారావు,వెంకటరెడ్డి సీనియర్ నాయకులు,కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

## ఆపదలో ఉన్నవారికి అండగా సిఎం సహాయ నిధి

ప్రజా గొంతుక న్యూస్ / చౌటుప్పల్




యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలం జై కేసారం గ్రామ లబ్ధిదారులకు సిఎంఆర్ ఎఫ్ చెక్కులు అందజేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు.జై కేసారం గ్రామానికి చెందిన ,మైలారం అశోక్ %వా/శీ% మల్లేశం 27000/-,ఆడెపు సౌమ్య %వా/శీ% భీమలింగం 15500/-,సారిపల్లి శివాజీ %వా/శీ% వెంకటేష్ 16000/-, కాసులభద బాలకృష్ణ 6500/- రూపాయలు మొత్తం 65000/- వేల రూపాయల విలువైన చెక్కులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరు అయ్యిన చెక్కులను అందచేసిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,ఈ కార్యక్రమంలో .గ్రామ శాఖ అధ్యక్షులు ఢిల్లీ శేఖర్ రెడ్డి ప్రధాన కార్యదర్శి పోలోజు బిక్షమా చారి,ఉపాధ్యక్షులు బాలరాజ్ యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు మాదగో నీ శేఖర్ గౌడ్, మాజీ సర్పంచ్ కె సైదులు,టి అమర్ కె నర్సింహా నిమ్మల బిక్షపతి లక్మయ్య యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మైలారం ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.



## నూతన దంపతులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే పెద్ది

నల్లబెల్లి డిసెంబర్ 7 ప్రజా గొంతుక

నల్లబెల్లి మండలం ఓల్లే నర్సయ్య పల్లి, గ్రామ పార్టీ అధ్యక్షులు చెంచు రాజు రెడ్డి కుమారుని వివాహ రిసెప్షన్ కార్యక్రమానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన నర్సంపేట మాజీ శాసన సభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు బాణోతు సారంగపాణి , మాజి అధ్యక్షుడు ఉడుగులా ప్రవీణ్ గౌడ్ , ప్రధాన కార్య దర్శి కొత్త పల్లి కోటి లింగా చారి మాజి సర్పంచ్ గోనె శ్రీదేవి ,సీత రామ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

## ప్రాచీన హస్త కళలు కాపాడుకోవాలి

ప్రజా గొంతుక న్యూస్ / చౌటుప్పల్



చౌటుప్పల్ మండలం మల్కాపురం మిమి క్రాఫ్ట్స్ సందర్శించిన హైదరాబాదుకు చెందిన ఫ్యాషన్ ఇన్స్టిట్యూట్ విద్యార్థులు. మల్కాపురం చేనేత హస్త కళలను అధ్యయనం చేయడానికి హైదరాబాదులోని అర్పిత ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఫ్యాషన్ డిజైన్ విద్యార్థులు చౌటుప్పల్ మండలం కొయ్యలగూడెం మల్కాపురంలోని టెక్స్టైల్ పార్క్ లను శనివారం సందర్శించారు. కొయ్యలగూడెం లో ప్రకృతి రంగులతో వస్త్రాలను తయారు చేసే విధానాన్ని దుద్యాల శంకర్ వారికి వివరించారు. ప్రకృతి నుంచి రంగులను సేకరించే పద్ధతిని, వాటితో పర్యావరణహితంగా వస్త్రాలకు రంగులను అద్దే విధానాన్ని విద్యార్థులు అధ్యయనం చేశారు. మల్కాపురం టెక్స్టైల్ పార్కులోని మిమీ క్రాఫ్ట్స్ హస్త కళల కేంద్రాన్ని విద్యార్థుల బృందం సందర్శించింది. ప్రాచీన హస్తకళలైన బాతిక్, స్క్రీన్, బ్లాక్, టై అండ్ డై పద్ధతుల్లో వస్త్రాలపై డిజైన్లు వేయడాన్ని వారికి ప్రముఖ ఫ్యాషన్ డిజైనర్ కే. కృష్ణమూర్తి వివరించారు. ప్రాచీన హస్తకళలను కాపాడి ముందు తరాలకు అందించాలనే ఉద్దేశంతో ఈ యూనిట్ ను ప్రారంభించినట్టు వివరించారు. ఈ సందర్శనలో ఫ్యాషన్ ఇన్స్టిట్యూట్ ఫ్యాకల్టీలు ఎం. సరిత, జె. రచిత, జి. రక్షిత తదితరులు పాల్గొన్నారు.

## సుప్రీం కోర్టులో ముసవ్విర్ ద్వారా గ్రీవెన్స్ దాఖలు

ప్రజా గొంతుక ప్రతినిధి, కోరుట్ల



హైదరాబాదులోని బార్కస్ మైనార్టీ బాలుర కళాశాలలో ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతి లపై కోరుట్ల పట్టణానికి చెందిన పాత్రికేయుడు అబ్దుల్ ముసవ్విర్ సుప్రీం కోర్టులో గ్రీవెన్స్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా అబ్దుల్ ముసవ్విర్ మాట్లడుతూ గత పది సంవత్సరాల నుండి అనుభవజ్ఞులైన మంచి ఉపాధ్యాయులతో బార్కస్ మైనార్టీ బాలుర పాఠశాలలో ఎంపీసీ, బైపిసి, ఎంఇసి, సిఇసి విద్యార్థులకు నీట్, ఎంసెట్, క్లాట్, చార్టెడ్ అకౌంట్ విద్య కొరకు మంచి శిక్షణతో పాటు విద్యను బోధిస్తున్నారని, కానీ గత కొన్ని రోజుల క్రితం చేపట్టిన ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతి ద్వార జరుగడంతో విద్యార్థుల భవిష్యత్తు దెబ్బతింటుందని ఆవేదన వ్యక్తం చేశారు. కళాశాల విద్యార్థులకు నీట్, క్లాట్ బోధించే ఉపాధ్యాయులను బదిలీ చేస్తూ పాఠశాలలో బోధించే ఉపాధ్యాయులకు పదోన్నతి కల్పించుతూ ఈ పాఠశాలలో బదిలీ చేయడం జరిగిందని అన్నారు. తమ పిల్లల భవిష్యత్తు పట్ల ఆందోళన చెందిన విద్యార్థుల సంరక్షకుడు అబ్దుల్ ముసవ్విర్ ఢిల్లీలోని సుప్రీం కోర్టులో గ్రీవెన్స్ దాఖలు చేయగా, కోర్టు అంగీకరించినట్లు తెలిపారు.

## ఏడుపాయలలో ప్రమాదాల నివారణకు అవుట్ పోస్టును మళ్లీ పునరుద్ధరిస్తున్నట్లు జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి.





### ప్రజాగొంతుక పాపన్నపేట:

ప్రఖ్యాతి గాంచిన ఏడుపాయల వనదుర్గామాత సన్నిధిలో శనివారం ఆయన అవుట్ పోస్టును పున:ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...నీటి ప్రమాదాల నివారణపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించామన్నారు.కట్టుదిట్టమైన చర్యలు చేపట్టామన్నారు.అప్పటి నుంచి ప్రమాదాల సంఖ్యను చాలా వరకు నివారించ గలిగామన్నారు.ఈ నేపథ్యంలో అవుట్ పోస్ట్ ను మళ్ళీ పునరుద్ధరిస్తున్నట్లు వెల్లడించారు.ఒక ఏఎస్ఐ, హెడ్ కానిస్టేబుల్, ఇద్దరు మహిళా కానిస్టేబులతో పాటు ఇరువురు పోలీసులు అందుబాటులో ఉంటారని పేర్కొన్నారు.మెదక్ డీఎస్పీ ప్రసన్నకుమార్, సీఐ రాజశేఖర్ రెడ్డి, పాపన్నపేట ఎస్సై శ్రీనివాస్ గౌడ్, కొల్చారం ఎస్ఐ గౌస్, ఏడుపాయల ఈవో చంద్రశేఖర్ తదితరులున్నారు.

## ఇందిరా మహిళా శక్తి అవగాహన కార్యక్రమానికి హాజరైన తెల్లం

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మండల సమాఖ్య ఆధ్వర్యంలో కుట్టుమిషన్ కేంద్రం ప్రారంభం.





భద్రాద్రి కొత్తగూడెంజిల్లా భద్రాచలం గ్రామీణాభివృద్ధి సంస్థ-భద్రాద్రి కొత్తగూడెం జిల్లావారి సమన్వయంతో.మహిళల స్వయం ఉపాధి,వారి సామాజిక ఎదుగుదల.ఆర్థికంగా నిలబడాలనే ఆత్మసంకల్పంతో తెలంగాణ రాష్ట్రప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టినఇందిరా మహిళా శక్తి కార్యక్రమము ప్రారంభోత్సవం మరియు పథకము యొక్క అవగాహనా కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై.మహిళా మండల సమాఖ్య వారి నేతృత్వంలో ఏర్పాటుచేసిన కుట్టుమిషన్ కేంద్రాన్ని ప్రారంభించి, మహిళాలకు ప్రభుత్వ ఆలోచనావిధానముపట్ల దిశానిర్దేశం చేసిన నియోజకవర్గ శాసనసభ్యులు ప్రజాసేవకులు డా?? తెల్లం వెంకటరావు ఈ కార్యక్రమంలోస్థానిక మండల నాయకులు,మాజీ ప్రజాప్రతినిధులు కార్యకర్తలు,మహిళా నాయకురాళ్ళు, మండల సమాఖ్య సభ్యులు, పార్టీ సోషల్ మీడియా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు..

## పైడిమడుగులో సీఎంకప్‌స్పోర్ట్స్ మేళ

ప్రజా గొంతుక ప్రతినిధి, కోరుట్ల



జిల్లా పరిషత్ పైడిమడుగు గ్రామంలో సీఎం కప్ స్పోర్ట్స్ మేళా గ్రామపంచాయతీ స్థాయిలో క్రీడాకారులను వివిధ పోటీలను పాఠశాల ప్రధానోపాధ్యాయులు సి ఆనందం మరియు ఉపాధ్యాయులు సంయుక్తంగా ప్రారంభించారు.ప్రతి విద్యార్థి క్రీడాకారులుగా రాణించాలని గెలుపు ఓటమి లను సమానత్వంతో స్వీకరించి మానసిక ఉల్లాసంతో క్రీడలు ఆడాలని ప్రధానోపాధ్యాయులు సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ,గ్రామస్థాయిలో పంచాయతీ సెక్రెటరీ, గ్రామ పెద్దలు, పాఠశాల పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలోనే ప్రత్యేక గుర్తింపు ఉన్న నర్సంపేట నియోజకవర్గం నేడు వెనుకబడటం దురదృష్టకరం మాజీ ఎమ్మెల్యే పెద్ది

**ప్రజా గొంతుక డిసెంబర్ 7 నర్సంపేట**





కాంగ్రెస్ పార్టీ అమలు కాని(420) హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చి సంవత్సరకాలం పూర్తి అయిన సందర్భంగా నర్సంపేట నియోజకవర్గానికి, ప్రజలకు జరిగిన మోసాలపై, సిటిజన్ క్లబ్ లో ఏర్పాటు చేసిన నిరసన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన నర్సంపేట మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి ఈ సందర్భ%శీ%గా మాట్లాడుతూఅభివృద్ధిలో రాష్ట్రంలోనే ప్రత్యేక గుర్తింపు ఉన్న నర్సంపేట నియోజకవర్గం నేడు వెనుకబడటం దురదృష్టకరంప్రజాస్వామ్యాన్ని అపహస్యం చేస్తున్న ఎమ్మెల్యే ,ముఖ్యమంత్రి పైన చీటింగ్ కేసు 420 కేసు పెట్టాలిఅమలు కాని హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం నర్సంపేట నియోజకవర్గ అభివృద్ధిని విస్మరించింది..నర్సంపేటలో అభివృద్ధి సంక్షేమం ఆగిపోయింది కేవలం అవినీతి అక్రమ కేసులు పోలీస్ రాజ్యం మాత్రమే నడుస్తుందిమీరు ఎన్ని అక్రమ కేసులు పెట్టిన బిఆర్ఎస్ పార్టీ నాయకత్వాన్ని భయపెట్టలేరుమున్సిపాలిటీ అభివృద్ధికి నేను తీసుకొచ్చిన నిధులను సొంత కాంట్రాక్ట్ సంస్థతో పనుల చెపిస్తున్నాడుకేవలం లాభాల కోసం తన సొంత కాంట్రాక్టర్ సంస్థలతో మళ్లీ టెండర్లు పిలిపించుకోవడం జరిగిందిగిరిజనుల ఓట్లతో గెలిచిన శాసనసభ్యుడు తండాల రోడ్లను రద్దు చేస్తూ స్వయంగా లేఖ రాయడం దురదృష్టకరంమెడికల్ కళాశల ప్రారంభోత్సవంలో నన్ను అరెస్టు చేశారుకాంగ్రెస్ పార్టీకి సిగ్గు అనిపిస్తే లేదా అంత పెద్ద దవఖాన నిర్మాణానికి సహకరించిన దొడ్డమోహన్ రావు నర్సంపేటలో 20ఎకరాలు స్థలం కొనివ్వడం జరిగిందినన్ను ఎలాగో అవమానించారు. కనీసం దొడ్డ మోహన్ రావు శాలువా కప్పని సంస్కారహీనులు కాంగ్రెస్ పార్టీ నాయకులుఅన్ని డిపార్ట్మెంట్లు పనిచేయడం లేదు కరెంట్ విషయంలో డబ్బులు వసూలు చేస్తున్నారుఒక్కసారైనా సమీక్షించావా గృహలక్ష్మి పథకం ద్వారా ఇండ్లు మంజూరు చేసినాం మంజూరు అయినటువంటి ఇండ్ల వివరాలను పక్కన పెట్టాలని కొంతమంది అంటున్నారు. దీనిపై న్యాయవ్యవస్థను ఆశ్రయించాంబీఆర్ఎస్ ప్రభుత్వంలో జీవో నెంబర్ 346 ద్వారా రూ. 75 కోట్లతో ప్రత్యేకంగా నర్సంపేట నియోజకవర్గానికి వ్యవసాయ యాంత్రీకరణ ప్రాజెక్టును తీసుకురావడం జరిగింది.రైతులకు ఉపయోగపడే ఈ సబ్సిడీ పైలెట్ ప్రాజెక్టును ఆపేశారు అని అన్నారుఈ కార్యక్రమంలో చైర్మన్, మాజీ డైరెక్టర్, వైస్ చైర్మన్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్లు, పట్టణ మరియు అన్ని మండల మండలాల పార్టి అద్యక్షులు, క్లస్టర్ బాధ్యులు,మాజీ ఎంపీపీ,జడ్పీటీసీ,లు ప్యాక్స్ ఛైర్మెన్లు, కౌన్సిలర్స్, , వార్డు అధ్యక్షులు, మాజీ ఎంపిటిసిలు, సర్పంచ్లు, గ్రామపార్టీఅధ్యక్షులు,నాయకులు,పార్టీ శ్రేణులు, అభిమానులు కార్యకర్తలు పాల్గొన్నారు

## రాష్ట్ర ప్రభుత్వం పైన,రాష్ట్ర అటవీ,పర్యావరణ,దేవాదాయ ధర్మాదాయ శాఖ మాత్యులు కొండా సురేఖ మీద బురదజల్లే శక్తులకు తగిన గుణపాఠం చెప్తాం

41 వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కలకోట్ల యాకూబ్

ప్రజా గొంతుక న్యూస్/వరంగల్ జిల్లా/ప్రతినిధి:



వేములవాడ రాజరాజేశ్వర స్వామి దేవస్థానానికి భక్తులు సమర్పించే కోడెలను అక్రమంగా విక్రయిస్తున్నట్లు వచ్చిన వార్తల్లో ఎలాంటి నిజం లేదని గతంలో కొండా సురేఖ తేల్చి చెప్పారని ప్రభుత్వంపై బురద జల్లే కుట్ర విషపూరితమైన ప్రచారాన్ని తప్పుడు వార్తలను ప్రజలు నమ్మొద్దని మంత్రి గతంలో తెలియజేశారని రోజురోజుకు భక్తులు సమర్పించిన కోడేలా సంఖ్య పెరుగుతుండడంతో కోడెల నిర్వహణ భారంగా మారి చాలా కోడెలు మరణించినట్లు దీని నివారణ కోసం జీవో విడుదల చేసి ప్రభుత్వ మార్గదర్శకాలను పాటిస్తూ పట్టాదారు.పాసుపుస్తకం, ఆధార్ కార్డు,ఫోన్ నెంబరు సంబంధిత మండల అగ్రికల్చర్ ఆఫీసర్ ధ్రువీకరించిన పత్రం ఉంటేనే ఒక రైతుకు రెండు కోడెల పంపిణీ చేసినట్లు మంత్రి కొండ సురేఖ తెలియజేశారు అని అంతేకాకుండా కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక కోడెల సంరక్షణ కోసం గోషాలలో సిసి ఫ్లోరింగ్ సరిపడ షెడ్లు తాగునీటి వసతి కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్లు మంత్రి సురేఖ వివరించారు మూగజీవాలపైన కాంగ్రెస్ ప్రభుత్వానికి ఉన్న శ్రద్ధ అటువంటిది అని మంత్రి అన్నారు అని ఎంతో నిబద్ధతతో గోశాలల నిర్వహణ గోల సంరక్షణ చేపడుతున్న పరిస్థితులలో కోడేలను అక్రమంగా విక్రయించారని వచ్చిన వార్తలు వట్టి పుకార్లని మంత్రి సురేఖ కొట్టి పారేశారు అని కోడెల కేటాయింపులో ఎలాంటి అవకతవకలు జరగలేదని కక్షపూరితంగా రాష్ట్ర ప్రభుత్వం పైన మంత్రి సురేఖ పైన బురద జల్లె వాక్యాలు చేసినట్లయితే చట్టపరమైన చర్యలు వారి పైన తీసుకొని కటకటాల వెనుకకు పంపించడం జరుగుతుందని 41 వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కలకొట్ల యాకూబ్ అని అన్నారు.

## మాజీమంత్రి ఎమ్మెల్యే హరీష్ రావును కలిసిన త్రిబుల్ ఆర్ బాధితులు

ప్రజా గొంతుక న్యూస్ /చౌటుప్పల్



యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ త్రిబుల్ ఆర్ రోడ్డు బాధితులు శనివారం నాడు మాజీ మంత్రి సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు ను హైదరాబాదులో ఆయన నివాసంలో కలిసి ఇచ్చిన మాట తప్పి నిబంధనలకు విరుద్ధంగా సర్వేలు నిర్వహిస్తున్నారని తమ బాధను వెలిబుచ్చారు. భూ సేకరణ చట్టం అమలు చేయకుండా తక్కువ ధరకే భూములు లాక్కునే కుట్ర చేస్తున్నారని వివరించారు తమ సమస్యల పట్ల ప్రభుత్వం అసెంబ్లీలో నిలదీయాలని కోరారు. సీఎం రేవంత్ రెడ్డి మంత్రి కోమటిరెడ్డి ఎమ్మెల్యేలు ఎవరు కూడా తమ బాధను పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా హరీష్ రావు బాధితులకు ధైర్యం చెప్పి ఎన్నికల హామీలు చెప్పిన విధంగా కాంగ్రెస్ మాట నిలుపుకునే వరకు బాధితులకు బిఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని హరీష్ రావు హామీ ఇచ్చారు. రాబోయే అసెంబ్లీ సమావేశాల్లో బాధితుల గొంతును వినిపిస్తాం ప్రభుత్వాన్ని నిలదీస్తాం సమస్య పరిష్కరించే వరకు బి ఆర్ ఎస్ పార్టీ పోరాటం చేస్తుందని అన్నారు.ఇప్పటికైనా కళ్ళు తెరచి బాధితులకు న్యాయం చేయాలని ఆయన అన్నారు. భువనగిరిలో నిర్వహించిన ఎన్నికల ప్రచార సభలో ప్రియాంక గాంధీ తో రైతులకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని చెప్పించారు. కానీ మాట తప్పి తప్పించు కుంటున్నారనీ అన్నారు. ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ పిఏసిఎస్ చైర్మన్ చింతల దామోదర్ రెడ్డి చౌటుప్పల్ మాజీ జడ్పిటిసి బుచ్చిరెడ్డి మందల గూడెం మాజీ ఉపసర్పంచ్ బోరం ప్రకాష్ రెడ్డి సందగల మల్లేష్ జాల వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## సేవ రత్న అవార్డు అందుకున్న శంకరమ్మ

సేవే జీవితం ...,..సేవే లక్ష్యం..వైద్యం ఒకటే కాదు..పరిసరాలలో మొక్కల పెంపకం....




ప్రజా గొంతుక న్యూస్ డిసెంబర్ 7/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా (కొత్తగూడెం) ఆమె ఒక స్టాఫ్ నర్స్ రోగులకు సేవలు అందిస్తూ మొక్కలను పెంచుతూ పనిచేసే ఆవరణంలో వివిధ రకాల మొక్కలు నాటడంతో పాటు సంరక్షించి ఆహ్లాదంగా తీర్చిదిద్దుతారు 2001 నుంచి వైద్య వృత్తిలో ఉంటూ మొదట ఆదిలాబాద్ లో ఆ తర్వాత కొత్తగూడెం లోని పెనగడప చంద్రుగొండ లో 2017 వరకు పనిచేసి ప్రస్తుతం రామవరం లో నిర్వహిస్తున్నారు వీరి సేవలను మెచ్చి ఉత్తమ మహిళ అవార్డు రవీంద్ర భారతి లో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా విశ్వంభరా చారిటబుల్ ట్రస్ట్ సావిత్రిబాయి పూలే మహిళా వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అవార్డు తీసుకున్నారు అంతర్జాతీయ సామజిక వేత్తల దినోత్సవ సందర్భంగా శనివారం జాతీయ ప్రతిభా పురస్కారాల వేడుక విజయవాడ గాంధీనగర్ లో గల హొటల్ ఐలాపురం ప్రక్కన గల ఐలాపురం కన్వెన్షన్ సెంటర్ 1 వ ఫ్లోర్ నందు అద్దంకి రాజా పాన్ ఇండియన్ సోషియో కల్చరల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పురస్కార గ్రహీతలకు అవార్డులు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చంద్రుగొండ మండలంలోని మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో స్టాప్ నర్స్ గా విధులు నిర్వహిస్తు సామాజిక కార్యక్రమాలు పాల్గొంటున్న బడికల శంకరమ్మ సేవా రత్న అవార్డు అందుకోవడం జరిగింది .. ప్రస్తుతం వారు రామవరం యుపిహెచ్సిలో విధులు నిర్వహిస్తున్నారు .భద్రాద్రి కొత్త గూడెం జిల్లా చుంచుపల్లి మండలం ధన్ బాద్ గ్రామంలో ఉండే శేంకరమ్మ సేవా రత్న అవార్డు విజయవాడలో అందుకోవడం జరిగింది. ఈ సందర్భంగా శంకరమ్మ మాట్లాడుతూ సేవ రత్న అవార్డు అందుకోవడం చాలా సంతోషంగా ఉందని ఇది నా బాధ్యతను మరింతగా పెంచిందని ఇంకా సామాజిక కార్యక్రమాలలు అభివృద్ధి కార్యక్రమాలు చేయడం జరుగుతుందని అన్నారు ఈ కార్యక్రమంలోముఖ్య అతిథులు సభాధ్యక్షులు ఎం బాలగంగాధర్ తిలక్ ,పూర్వ కార్యదర్శి మీడియా అకాడమీ .జ్యోతి ప్రజ్వలన శ్రీమతి వెన్నం శ్రావణి. ఎండి శ్రావణి మీడియా, ప్రత్యేక ఆహ్వానితులు చప్పడి రాజశేఖర్ .కోఆర్డినేటర్ ఎన్ఆర్ఐ టిడిపి సెల్ టిడిపి సెంట్రల్ ఆఫీస్ ,డి సెరిల్ రీచ్డ్ .డైరెక్టర్ యూత్ ఎంపవర్మెంట్ విజయవాడ ,సుశీల్ కుమార్. ప్రముఖ సామాజికవేత్త వ్యవస్థాపకులు సంరక్ష సొసైటీ. సభ్యులు తదితరులు పాల్గొన్నారు

## మణిపూర్ లో ఆదివాసి మహిళలపై దాడులు అరికట్టాలి

ప్రజా గొంతుక ప్రతినిధి/దుమ్ముగూడెం:




మణిపూర్ లో కుకీ ఆదివాసి మహిళలపై కాల్పులు సజీవ దహనాలు పలు ఇండ్లను దగ్ధం చేయడం వంటి చర్యలను కేంద్ర ప్రభుత్వం అరికట్టాలని మాజీ ఎంపీ మీడియం బాబురావు మణిపూర్ రాష్ట్ర ప్రభుత్వాన్ని కేంద్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. శనివారం భద్రాచలం పట్టణంలో గౌరీ నాగేశ్వరరావు అధ్యక్షతన నిర్వహించిన తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీ సమావేశంలో మాజీ ఎంపీ మీడియం బాబురావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీజేపీ పాలనలో మణిపూర్ జాతి ఘర్షణలతో రావణకాష్టంలా రగులుతోంది. అక్కడి పరిస్థితి నానాటికీ దిగజారుతోంది. అస్సాంను ఆనుకుని వున్న సరిహద్దు జిల్లా జిరిబామ్‌లోని హమార్ గ్రామంపై సాయుధ మూకలు దాడి చేసి ఓ 31 ఏళ్ల కుకీ మహిళపై– కాల్పులు జరిపి, ఆ తర్వాత సజీవ దహనం చేసిన కిరాతకులను కఠినంగా శిక్షించాలి, దాడులను వెంటనే హరికట్టాలని బిజెపి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకి హెచ్చరిక చేయడం జరుగుతుంది, ఘటన తాజాగా వెలుగులోకి వచ్చింది. కుకీలు నివసించే ఈ గ్రామంపై కొందరు సాయుధ దుండగులు గురువారం రాత్రి 9 గంటల సమయంలో దాడి చేసి బీభత్సం సృష్టించారు. గంట సేపు విచ్చలవిడిగా కాల్పులు జరిపారు అన్నారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం ఆ రాష్ట్ర ప్రభుత్వం కళ్లు తెరిచి అక్కడ ప్రజలను కాపాడే విధంగా చర్యలు చేపట్టాలని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు, పలు ఇండ్లను తగలబెట్టారు. భయభ్రాంతులైన స్థానికులు ప్రాణాలు అరచేత పెట్టుకుని సమీపంలోని అడవుల్లోకి పరుగులు తీశారు అని అన్నారు. స్థానిక హెర్మోన్ ద్యూ ఇంగ్లీష్ జూనియర్ హైస్కూలులో టీచర్‌గా పనిచేస్తున్న జో సాంగ్కిమ్‌ను సాయుధులు తుపాకీతో కాల్చివేశారని, అనంతరం సజీవ దహనం చేశారని ఇట్లాంటి బిజెపికి తగిన బుద్ధి చెప్పాలని లౌకిక చిక్తులందరూ ఏకమవాలని ఈ సందర్భంగా గుర్తు చేశారు, ఇండిజినస్ ట్రైబల్ లీడర్స్ ఫోరమ్ (ఐటిఎల్ఎఫ్) తెలిపింది. కాల్పుల్లో జో సాంగ్కిమ్ తొడకు గాయమైందని, ఆమెను సజీవంగా ఇంటిలో వేసి తగలబెట్టారని ఆమె భర్త ఎన్‌గర్థన్‌సాంగ్ ఆవేదనతో చెప్పారు. దాడి, విధ్వంసం జరిగిన మాట నిజమేనని , అయితే ఎవరూ చనిపోయినట్టు సమాచారం లేదని, అయినా దీనిపై దర్యాప్తు జరుపుతామని సీనియర్ పోలీస్ అధికారి తెలిపారు. సజీవ దహనానికి సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో రోజంతా వైరల్ అయింది. కాలిబూడిదైన మహిళ మృతదేహాన్ని పట్టుకుని కొందరు మహిళలు ప్రదర్శన చేస్తున్న దృశ్యాలు ఆ వీడియోలో స్పష్టంగా కనిపిస్తున్నాయి. మహిళ మృతి చెందిందా అనేది నిర్ధారించేందుకు ఫోరెన్సిక్ నిపుణుల బృందాన్ని గ్రామానికి పంపినట్లు అధికారులు తెలిపారు.ఆ మహిళను సజీవ దహనం చేయడానికి ముందే నాలుగు నుంచి ఎనిమిదేండ్ల వయసున్న తమ ముగ్గురు పిల్లలను, తల్లి దండ్రులు అక్కడి నుంచి తప్పించుకున్నారు. శుక్రవారం సొంత ఇంటిలో కాలిపోయి వున్న ఆమె మృతదేహాన్ని స్వాధీనం చేసుకున్నట్లు ఐటిఎల్ఎఫ్ తెలిపింది. ఈ దాడిలో 17 ఇళ్లు, మూడు దుకాణాలకు దుండుగులు నిప్పుపెట్టారని పేర్కొంది.. 'కాలిపోయిన అవశేషాలను' కొందరు మహిళలు మోస్తున్న వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. 2023 మే నుంచి మణిపూర్‌లో కొనసాగుతున్న జాతుల వైరంలో ఇప్పటివరకూ 250 మందికిపైగా ప్రాణాలు కోల్పోయారు. 60 వేల మందికిపైగా నిరాశ్రయులయ్యారు. ఇప్పటికీ ప్రధాని ఆ రాష్ట్రాన్ని సందర్శించనేలేదు. అల్లర్లను నివారించకుండా ఆజ్యం పోస్తున్న సిఎం బీరేన్‌సింగ్‌ను మార్చే ప్రయత్నం కూడా చేయలేదు., వెంటనే ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి పదవ నుండి తొలగించాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు సంఘం జిల్లా కార్యదర్శి కారం పుల్లయ్య, రాష్ట్ర కమిటీ సభ్యులు సున్నం గంగ, మడివి రమేష్, పాయం నరసింహారావు, సోయం జోగారావు, కుంజా శ్రీను, దుబ్బ గోవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య ను కలిసిన జాతీయ ఆరోగ్య మిషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామ రాజేష్ ఖన్నా


ప్రజా గొంతుక న్యూస్/వరంగల్ జిల్లా/ప్రతినిధి:



ఎన్ ఎన్ హెచ్ ఎమ్ ఉద్యోగుల రాష్ట్రవ్యాప్తంగా 17, 541 ఈ రాష్ట్రంలో పనిచేస్తున్నారు ఉద్యోగులందరికీ క్యాడర్ ఫిక్సేషన్ చేసి బేసిక్ పే అమలు చేయాలని, అలాగే 9వ తేదీన అసెంబ్లీ సమావేశాలలో ఎన్ హెచ్ ఎం ఉద్యోగుల సమస్యలకు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లాలని తెలియజేశారు.. పోచం మైదాన్ లో వారి ఇంట్లో ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య ఎన్ హెచ్ ఎం కాంట్రాక్ట్ అండ్ ఔట్సోర్సింగ్ ఉద్యోగుల సమస్యల పై వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య మాట్లాడుతూ మీ సమస్యలు నేను ముఖ్యమంత్రిగా తీసుకెళ్లి మీకు న్యాయం చేస్తానని హామీ ఇచ్చారు.ఇటీ కార్యక్రమంలో ఏఐటియుసి వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి గన్నారపు రమేష్, యువనేత మురళి,దామర కృష్ణ,కోఠి, మరియు తదితరులు పాల్గొన్నారు..

## నూతన వధూవరులను ఆశీర్వదించిన డా.కోట రాంబాబు.

ప్రజా గొంతుక న్యూస్ /బోనకల్ ప్రతినిధి.మంద అశోక్



ఎర్రుపాలెం మండలం మీనవోలు గ్రామంలో దోమాంధుల ప్రసాదరావు, కుమారి దంపతుల కుమారుడు వివాహ రిసెప్షన్ వేడుకకు కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు డా.కోట రాంబాబు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి వారికి శుభాకాంక్షలు తెలియజేశారు.

## మండల కేంద్రంలో కేజీబీవీ పాఠశాల తనిఖీ

ప్రజా గొంతుకా న్యూస్/చిన్నంబావి ప్రతినిధి/డిసెంబర్ 07:-




చిన్నంబావి మండల కేంద్రంలోని కేజీబీవీ పాఠశాలను కాంగ్రెస్ పార్టీ మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు శ్రీలత రెడ్డి, తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఆదేశాల మేరకు మండలం లోని కేజీబీవీ పాఠశాలను తనిఖీ చేశారు. కేజీబీవీ లో వంట గది ని మరియు ఆహారాన్ని, అక్కడ ఉన్న సరుకులను పరిశీలించి, విద్యార్థిలతో కలిసి భోజనం చేశారు.ఆహారం విషయంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని వంట చేసే సిబ్బంది కి సూచించారు. కార్యక్రమంలో ఆమెతో పాటు మాజీ ఎంపీటీసీ పుష్పావతి, తదితరులు, పాల్గొన్నారు.

## సీఎం కప్ 2024 గ్రామస్థాయి ఆటలు పోటీలు ప్రారంభం

ప్రజా గొంతుక ప్రతినిధి/దుమ్ముగూడెం:



సీఎం కప్ 2024 గ్రామస్థాయి ఆటల పోటీలు లక్ష్మీనగరంలోని ఏ జి హెచ్ ఎస్ రేగుబల్లి-1 పాఠశాలలో శనివారం ప్రారంభమయ్యాయి. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఎస్.సావిత్రి, ఏకలవ్య మోడల్ స్కూల్ వైస్ ప్రిన్సిపల్ నీరజ్ యాదవ్ ఈ ఆటల పోటీలను ప్రారంభించగా వాలీబాల్, కబడ్డీ, కోకో, అథ్లెటిక్స్ విభాగాలలో సెలక్షన్స్ జరిగాయి. గ్రామస్థాయి ఆటల పోటీలలో సెలెక్ట్ అయిన క్రీడాకారులు ఈనెల 10, 11, 12 తేదీలలో జరిగే మండల స్థాయి క్రీడా పోటీలలో పాల్గొంటారని ప్రధానోపాధ్యాయురాలు ఎస్. సావిత్రి తెలిపారు. ఈ క్రీడా పోటీలకు పీడీ ఎం.వెంకటేశ్వర్లు, పిఈటి కె.పార్వతి లు రెఫరీలుగా వ్యవహరించగా ఆశ్రమ పాఠశాల విద్యార్థులు, ఏకలవ్య మోడల్ స్కూల్ విద్యార్థులు ఈ క్రీడా పోటీలలో పాల్గొన్నారు.

## పుట్ పాత్ అక్రమణలను తొలగించిన అధికారులు

శేరిలింగంపల్లి ప్రతినిధి, డిసెంబర్ 7(ప్రజాగొంటుక )




: కీలకమైన రహదారిలో ట్రాఫిక్ కు అంతరాయంకలిగించేలా ...పాదచారులకు అసౌకర్యం కలిగించేలా ఫుట్ పాత్ లపై ఏర్పాటు చేసిన ఆక్రమణలను శేరిలింగంపల్లి పట్టణ ప్రణాళిక అధికారులు శనివారం తొలగించారు ... శేరిలింగంపల్లి జోనల్ కమిషనర్ ఆదేశాల మేరకు ... మసీద్ బండ నుంచి మై హెూమ్ మంగళ రోడ్డులో.. సుమారు రెండు కిలోమీటర్ల మేర... ఫుట్ పాత్ ల మీద ఉన్న చిరు వ్యాపారాలను అధికారులు తొలగించారు ...ట్రాఫిక్ కు అంతరాయం కలిగిస్తే సహించ బోమని అధికారు లు స్పష్టం చేశారు.. ప్రతి శనివారం ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి ..ఫుట్ పాత్ ఆక్రమణలను తొలగిస్తామని శేరిలింగంపల్లి పట్టణ ప్రణాళిక విభాగం ఏసీపీ వెంకటరమణ ,టీపీఎస్ రవీందర్ , జి షాన్ లు తెలిపారు...

## బ్రాహ్మణ కమ్యూనిటీ హాల్ ప్రారంభించిన రాష్ట్ర ఐటీ,పరిశ్రమల మంత్రి

ప్రజా గొంతుక న్యూస్/వరంగల్ జిల్లా/ప్రతినిధి:



గ్రేటర్ వరంగల్ మున్సిపల్ పరిధిలోని 15వ డివిజన్ గొర్రెకుంటలో 50 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన విప్ర బ్రాహ్మణ కమ్యూనిటీ హాల్ ను ప్రారంభించిన రాష్ట్ర ఐటీ శాఖ మాత్యులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు,పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి.ఈ కార్యక్రమంలో స్టేట్ ఫైనాన్స్ కమిషన్ చైర్మన్ సిరిసిల్ల రాజయ్య, వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య, నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి,ఎం ఎల్ సి బస్వరాజు సారయ్యరాజేందర్ రెడ్డి,కే ఆర్ నాగరాజు,కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రామిరెడ్డి,జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా,బల్దియా కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ,డి ఎఫ్ ఓ అనుజ్ అగర్వాల్,సంబంధిత శాఖల అధికారులు,స్థానిక ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# బడుగు బలహీన వర్గాల ఆశ జ్యోతి అంబేద్కర్.

ప్రజా గొంతుక న్యూస్/ బోనకల్ ప్రతినిధి. మంద అశోక్



బోనకాల్ మండలం గోవిందాపురం (ఎల్)గ్రామంలో మహాత్ముడు పూజ్యనీయుడు డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో బొనకల్ మండల వై.ఎస్.ఆర్.సి.పీ పార్టీ మాజీ అధ్యక్షులు ఇరుగు జనేషు మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల ఆశ జ్యోతి అంబేద్కర్ అని ఆయన ఆలోచనలు అనుసరచర నియం ప్రస్తుత యువత ఆయనను ఆదర్శంగా తీసుకొని సమాజంలో మార్పు తీసుకొచ్చేందుకు ప్రయత్నం చేయాలని తెలిపారు అదే విధంగా మధిర బీఎస్పీ పార్టీ నియోజక వర్గ అధ్యక్షులు గంధం.వంశీ మాట్లాడుతూ అంబేద్కర్ చేసిన త్యాగాల ఫలితమే ఇ రోజు అట్టడుగు వర్గాల జీవన విధానం కి బలహీన వర్గాల ప్రజల జీవన ఆకాంక్షలు నెరవేర్చుకోవటంకు పూరీ గొల్పాయి అని ఆయన తెలియ చేశారు అదే విధంగా ఆమ్ ఆద్మీ పార్టీ ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి గంధం పుల్లయ్య మాట్లాడుతూ డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ త్యాగాల ఫలితమే ఈనాటి అత్యున్నత ప్రజాస్వామ్యం అయినప్పటికీ ఈ రోజు కి కూడా దళితుల పై దాడులు,మతోన్మాద శక్తులు అవినీతి రాజకీయ వ్యవస్థ భారత దేశాన్ని పట్టి పిడుస్తున్నాయి అని వాటిని రూపు మపటానికి అంబేద్కర్ ఐడియాలజీ తో సమాజం ముందుకెళ్లాలని తెలియచేశారు ఈ కార్యక్రమంలో ఇరుగు నాగేష్ ఇరుగు భిక్షం కటం సిద్దు కె కమల్ రాజు కె దీవన్ తదితరులు పాల్గొన్నారు.

# బ్రాహ్మణ వెల్లంల ప్రాజెక్టు ప్రారంభోత్సవం చేసినముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

ప్రజా గొంతుక న్యూస్ / చౌటుప్పల్



నార్కట్ పల్లి మండలం కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సొంత గ్రామం బ్రాహ్మణ వెల్లంల లో బ్రాహ్మణ వెల్లంల ప్రాజెక్టు ప్రారంభోత్సవానికి వచ్చిన ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి కి మంత్రులతో కలిసి ఘన స్వాగతం పలికిన మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ముఖ్యమంత్రి తో కలిసి ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొని గంగమ్మ తల్లికి పూజలు నిర్వహించి పూలు సమర్పించిన రాజగోపాల్ రెడ్డి. ఈ కార్యక్రమంలో ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క,మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి,మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి,ఎంపి చామల కిరణ్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు. అంతకుముందు ఎమ్మెల్యేలు బీర్ల ఐలయ్య,కుంభం అనిల్ రెడ్డి, వేముల వీరేశం తో కలిసి తమ సొంత గ్రామంలో తమ కలల ప్రాజెక్టును పరిశీలించిన ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి.

## కాకతీయ మెగా టెక్స్టైల్ పార్క్ భూ నిర్వాసితుల లబ్ధిదారులకు ఇండ్ల స్థలాలను పంపిణీ చేసిన ఐటీ,పరిశ్రమల శాఖ మాత్యులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు,ఎమ్మెల్యే రేవూరు ప్రకాశ్ రెడ్డి

ప్రజా గొంతుక న్యూస్/వరంగల్ జిల్లా/ప్రతినిధి:



శనివారం రాష్ట్ర గీసుగొండ మండలం శాయంపేటలో కాకతీయ మెగా టెక్స్టైల్ పార్క్ పైలాన్ వద్ద ఏర్పాటుచేసిన కార్యక్రమంలో తెలంగాణ పారిశ్రామిక మౌలిక సదుపాయాల కల్పన శాఖ ఆధ్వర్యంలో 2 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించే ప్రాథమిక ఆరోగ్య కేంద్రం భవనాన్ని, 863 ఆర్ఎన్ఆర్ లేఔట్ ప్లాట్ల లేఅవుట్ ను, 58 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించే వెటర్నరీ హాస్పిటల్ నిర్మాణ పనులకు, 10 కోట్ల రూపాయల వ్యయంతో ఎమ్మెస్ఎమీ పార్క్ (మైక్రో మినీ స్మాల్ ఇండస్ట్రీస్) లో రోడ్లు, డ్రైన్లు, మంచినీటి సరఫరా తదితర అభివృద్ధి పనులకు,పంచాయతి రాజ్ ఇంజనీరింగ్ శాఖ ఆధ్వర్యంలో సంగెం మండలం లోహిత నుండి గోపనపల్లి గ్రామం వరకు 4 కోట్ల 80 లక్షల వ్యయంతో నిర్మించే బీటీ రోడ్డు పనులకు ఐటీ, పరిశ్రమల శాఖ మాత్యులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు, పరకాల శాసనసభ్యులు శరేవూరి ప్రకాశ్ రెడ్డి శంకుస్థాపన చేశారు. అంతకుముందు కాకతీయ మెగా టెక్స్టైల్ పార్కును మంత్రిగారు సందర్శించి,అధికారులతో కలిసి సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు.అనంతరం కాకతీయ మెగా టెక్స్టైల్ పార్క్ భూ నిర్వాసిత లబ్ధిదారులకు పట్టాలు అందించి, పారదర్శకంగా డ్రా పద్దతిలో లే అవుట్ ప్లాట్ల కేటాయింపు నిర్వహణను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ చైర్మన్ సిరిసిల్ల రాజయ్య, వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య, ఎమ్మెల్సీ బసవరాజు సారయ్య శాసనసభ్యులు కె ఆర్ నాగరాజు,రాష్ట్ర గిడ్డంగుల చైర్మన్ నాగేశ్వరరావుశ్వరరావు,నిర్మల జగ్గారెడ్డి, జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద స్థానిక ప్రజా ప్రతినిధులు,సంబంధిత శాఖల అధికారులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# ఆర్టిఐ కమిషనర్లను ఏర్పాటు చేయాలి

ఏడాదైనా వివిధ శాఖలను పూర్తి చేయకపోవడం విడ్డూరం?
సమాన పరిపాలనలో జరగాలంటే అన్ని శాఖలు బాధ్యులు ఉండాలి సమాచార హక్కు చట్టం సాధన కమిటీ



ప్రజా గొంతుక న్యూస్ /వరంగల్ జిల్లా/ ప్రతినిధి:సమాచార హక్కు చట్టం సాధన కమిటీ తెలంగాణ రాష్ట్ర మహిళా సంయుక్త కార్యదర్శిగా ఎర్రబెల్లి ప్రగతి ను నియమిస్తున్నట్లు సమాచార హక్కు చట్టం సాధన కమిటి జాతీయ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్.చంటి ముదిరాజ్ మరియు రాష్ట్ర మహిళ అధ్యక్షురాలు సూర స్రవంతి నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఎర్రబెల్లి ప్రగతి మాట్లాడుతూ సమాచార హక్కుచట్టం కమిషనర్లను నియమించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆర్టిఐ కమిషనర్ ఆఫీస్ లో కమిషనర్ లు లేక వేల దరఖాస్తులు పెండింగ్లో ఉన్నాయి అని అన్నారు. కావున ప్రభుత్వం వెంటనే ఆర్టిఐ కమిషనర్లను నియమించాలి అని అన్నారు. తెలంగాణ లో వివిధ రకాల ప్రభుత్వ కార్యాలయలలో ఎన్నో ఆర్టీఐ దరఖాస్తులకు సరైన సమాధానాలు ఇవ్వకుండా ఆర్టీఐ కార్యకర్తలకు అధికారులు స్పందించక నిర్లక్ష్యం చేస్తూ దరఖాస్తులు వేలల్లో పెండింగ్ లో ఉన్నాయి అని అన్నారు. ఆర్టీఐ దరఖాస్తులకు స్పందించి తక్షణమే పరిష్కారం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లం వెంకటేశం, రాష్ట్ర కార్యదర్శి గుండెల రాయుడు,తెలంగాణ మహిళా కార్యనిర్వాహక అధ్యక్షురాలు జి.ప్రియ రెడ్డి, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి బత్తుల మహేష్ గౌడ్, రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి అంతటి అజయ్ కుమార్,ఎర్రబెల్లి రాజేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఆటో కార్మికుల సమ్మె కు బిఆర్ఎస్ పార్టీ పూర్తి మద్దతు

ప్రజా గొంతుక ప్రతినిధి/ దుమ్ముగూడెం:



రాష్ట్రవ్యాప్తంగా ఆటో కార్మికులు చేస్తున్న బందు లో భాగంగా మండలంలో ఆటో కార్మికులు చేస్తున్న సమ్మెకు బిఆర్ఎస్ మండల కమిటీ సంఘీభావంగా మద్దతు తెలియ చేసింది. ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ మండల కన్వీనర్ కణితి. రాముడు, కో కన్వీనర్ ఎండి. జానీ పాషా లు మాట్లాడుతూ"కాంగ్రెస్ ప్రభుత్వం ఆటో కార్మికుల కోసం ఎన్నికల్లో ఇచ్చిన హామీ అమలు చేయాలని,మహిళలకు ఉచిత బస్ సౌకర్యం తో ఆటో కార్మికులకు కిరాయిలు దొరక్క పస్తులు ఉండాల్సిన పరిస్తితి ఏర్పడిందని,వారి కుటుంబాలు రోడ్డున పడ్డాయని ఆవేదన వ్యక్తం చేశారు,బ్రతుకు తెరువు అయిన ఆటో కి నెల నెలా కిస్తీలు కూడా కట్టలేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని,ఫైనాన్స్ కంపెనీల వేధింపులతో ఆత్మ హత్యలకు పాల్పడుతున్నారని ఆవేదన చెందారు. తక్షణమే పాలక కాంగ్రెస్ ప్రభుత్వం ఆటో కార్మికుల కు ప్రతినెలా జీవనోపాధికి ఆర్థిక చేయూత నివ్వాలి అని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు దామెర్ల. శ్రీనివాస్, వాగే కృష్ణ, జిలకర. గంగరాజు,ఆటో యూనియన్ నాయకులు కొమరం లింగరాజు, అజీమ్, దేగల. చంటి,జల్లరపు. రమేష్,మట్ట జోగయ్య,జలగం కొల్లు,శ్రీనివాస్ గౌడ్,నాగేశ్వరావు,పసుపులేటి రవి. తదితరులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ యువ నాయకులను సత్కరించిన రఘునాథ్ యాదవ్

శేరిలింగంపల్లి ప్రతినిధి, డిసెంబర్ 7(ప్రజాగొంతుక ) :



తెలంగాణలో ఇటీవల జరిగిన యూత్ కాంగ్రెస్ ఎలక్షన్లలో విజయం సాధించిన యువ నాయకులను శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు రఘునాథ్ యాదవ్ ఘనంగా సత్కరించారు. విజయం సాధించిన యువ నాయకులందరికీ కృతజ్ఞతలు తెలుపుతూ రానున్న లోకల్ బాడీ జిహెచ్ఎంసి ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించే దిశగా ప్రతి డివిజన్ లల్లో కార్యక్రమాలు చేపట్టాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల్లో గెలుపొందిన రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ డివిజన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## వేయి స్థంబాల ఆలయంలో ఎమ్మెల్యే నాయిని ప్రత్యేక పూజలు

ప్రజా గొంతుక న్యూస్/వరంగల్ జిల్లా/ప్రతినిధి:



శ్రీవల్లి దేవసేన సామెత సుబ్రమణ్యేశ్వర స్వామి కళ్యాణం సందర్భంగా వరంగల్ వెయ్యి స్తంభాల దేవాలయంలో కల్యాణ మహోత్సవ వేడుకలో పాల్గొన్న వరంగల్ పశ్చిమ నియోజకవర్గం శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి నీలిమ దంపతులు. రుద్రేశ్వరుడికి ప్రత్యేక అభిషేక పూజలు నిర్వహించి,కళ్యాణం వేడుకలో భాగస్వామ్యం అయినారు. ప్రజా ప్రభుత్వ ప్రజా పాలన విజయోత్సవ వేడుకలలో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా అన్ని దేవాలయాల్లో ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. విజయవంతంగా తొలి ఏడాది పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా రాష్ట్ర ప్రజలకు,పశ్చిమ నియోజకవర్గం ప్రజలకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేస్తున్నాం ఆ భగవంతుడి దివ్యఆశీస్సులు ఎల్లప్పుడూ ప్రజా ప్రభుత్వానికి ఉండాలని ఎమ్మెల్యే నాయిని కోరుకున్నారు.

## శ్రీకృష్ణ యూత్ ఆధ్వర్యంలో ప్రజాపాలన వేడుకలు

శేరిలింగంపల్లి ప్రతినిధి, డిసెంబర్ 7 (ప్రజాగొంతుక ) :




పప్రజాపాలన విజయోత్సవ వేడుకల్లో భాగంగా మదీనాగూడలో ఏర్పాటు చేసిన సే నో టు డ్రగ్స్, వుమెన్ సేఫ్టీ, చైల్డ్ సేఫ్టీ కార్యక్రమంలో శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి జగదీశ్వర్ గౌడ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో విజయోత్సవాల కో ఆర్డినేటర్, మాజీ ఎమ్మెల్సీ కపిలవాయి దిలీప్ కుమార్, తెలంగాణ రాష్ట్ర టిజిటిఎస్ చైర్మన్, టీపీసీసీ సోషల్ మీడియా చైర్మన్ మన్నే సతీష్ కుమార్, ఎంబిసి చైర్మన్ జేరిపేటి జైపాల్, షి టీమ్స్ సిఐ సునీత, మియపూర్ సిఐ క్రాంతి కుమార్, ట్రాఫిక్ డిపార్ట్మెంట్, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్ప స్వాముల సౌకర్యార్థం మరుగుదొడ్ల నిర్మాణానికి విరాళం.

శివంపేట. ప్రజా గొంతుక న్యూస్, డిసెంబర్ 07:



మెదక్ జిల్లా. శివంపేట మండల కేంద్రంలోని పురాతన దేవాలయమైన కోదండ రామాలయ గుడి ఆవరణలో అయ్యప్ప స్వామి లకు ఇబ్బంది కలవకుండా బాత్రూం లకు మరియు పైకప్పు రేకుల కోసం ప్రముఖ సంఘ సేవకులు తాజా మాజీ జెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్త వారి సొంత నిధులనుండి 75,000 వేల రూపాయలు అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అయ్యప్ప స్వామిలు మరియు రాజుపేట వెంకటేష్,వంజరి కొండల్, పంబాల సంతోష్, ముద్దగల లక్ష్మీ నరసయ్య, పీఎంజి యువసేన సభ్యులు పాల్గొన్నారు.

## జవహర్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో తల్లి, ఇద్దరు పిల్లలుతో అదృశ్యం

ప్రజాగొంతుక న్యూస్ డిసెంబర్ 07, జవహర్ నగర్ ప్రతినిధి.



మేడ్చల్ జిల్లా, జవహర్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో తల్లి ఇద్దరు పిల్లలు అదృశ్యం కావడంతో కేసు నమోదు జరిగింది. కేసు వివరాల ప్రకారం... బత్తుల శ్రీకాంత్ తండ్రి బత్తుల భూమయ్య నుండి ఫిర్యాదు అందింది, వయస్సు: 33 సంవత్సరాలు, వృత్తి విద్య కారు డ్రైవర్, కులం: రెడ్డి (ఎస్సీ), ఆర్/ఓ 31-507/21, సంతోష్ నగర్, బాలాజీనగర్, కాప్రా మండలం, మేడ్చల్ జిల్లా, కేసుకు సంబంధించిన వాస్తవాలు ఏమిటంటే, ఫిర్యాదుదారుడు బత్తుల శ్రీకాంత్ తన భార్య వెంకట లక్ష్మి డి/ఓ లక్ష్మయ్య, వయస్సు: 43 సంవత్సరాలు, కుమార్తె రాజేశ్వరి, వయస్సు: 11 సంవత్సరాలు, ఓసి: విద్యార్థి, కుమారుడు రాహుల్, వయస్సు: 6 సంవత్సరాలు, ఓసీ: బాలాజీనగర్‌లోని సంతోష్‌నగర్ విద్యార్థి, అతని తండ్రి బత్తుల భూమయ్య నివాసం ఉంటున్నారు. అతని భార్య మతిమరుపుతో బాధపడుతోందని, ఆమె ఆరోగ్యం బాగోలేదని చెప్పారు. 04.12.2024న 20:00 గంటలకు తన ఇద్దరు పిల్లలను తీసుకుని ఇంటి నుంచి వెళ్లిన ఆమె తిరిగి రాలేదు. తెలిసిన అన్ని ప్రదేశాలలో, బంధువుల ఇంట్లో వారి కోసం వెతికినా, అతనికి ఆచూకీ దొరకపోవడంతో జవహర్ నగర్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడం జరిగింది. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారని తెలియజేశారు. తప్పిపోయిన వివరాలు: 1). లక్ష్మయ్య కుమార్తెయగు వెంకట లక్ష్మి, వయస్సు: 43 సంవత్సరాలు, ఇంటి: గృహిణి, 2) రాజేశ్వరి, వయస్సు: 11 సంవత్సరాలు, విద్యార్థి, రాహుల్, వయస్సు: 6 సంవత్సరాలు, విద్యార్థి అని తెలిపారు.

## ఆరోగ్యం మంచిగా చూసుకో తల్లి...

### ఆర్థిక సహాయం అందించిన సామాజికవేత్త శివకుమార్ గౌడ్



ప్రజా గొంతుక ప్రతినిధి బచ్చన్నపేట మండలం బచ్చన్నపేట మండలం, కొన్నే గ్రామానికి చెందిన చల్ల ప్రమీల అనారోగ్యంతో ఆర్విఎం ఆస్పత్రిలో చేరిన విషయం తెలుసుకున్న కోడూరు శివకుమార్ గౌడ్ ఆసుపత్రికి వెళ్లి ఆరోగ్య పరిస్థితి తెలుసుకొని వారి కుటుంబానికి మనోధైర్యం చెప్పి వైద్య ఖర్చుల నిమిత్తం 5000ఐదువేల రూపాయలు ఆర్థిక సాయం అందించిన కోడూరుశివకుమార్ గౌడ్ రేకాడితే గాని డొక్కాడని పేద కుటుంబానికి సాయం చేసినందుకు కుటుంబ సభ్యులు శివకుమార్ గౌడ్ కు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలోమల్గా సిద్దిరాములు చెవిటి శ్రీకాంత్ కుందారపు సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## కొమురవెల్లి డైరెక్టర్ గా కొప్పురపు జయప్రకాశ్ రెడ్డి



ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలంజనగామ జిల్లా, బచ్చన్నపేట మండలంలోని కాంగ్రెస్ సీనియర్ నాయకులు కొప్పురపు జయప్రకాశ్ రెడ్డి (విప్లవ్ రెడ్డి) కొమురవెల్లి డైరెక్టర్ గా కాంగ్రెస్ అధిష్టానం నిర్ణయించింది. కొమురవెల్లి లో ఘనంగా ప్రమాణ స్వీకారం నిర్వహించారు. అనంతరం కొప్పురప్పు విప్లవ్ రెడ్డి మాట్లాడుతూ, నాకు ఈ అవకాశం కల్పించిన కాంగ్రెస్ పార్టీ జనగామ డిసిసి అధ్యక్షులు కొమ్మూరి ప్రతాపరెడ్డి మరియు కాంగ్రెస్ నాయకులకు కృతజ్ఞతలు తెలియజేశారు కొమురవెల్లి దేవస్థానం అభివృద్ధి కోసం మరింత కృషి చేస్తామని అన్నారు, ప్రమాణ స్వీకారానికి కాంగ్రెస్ జిల్లా నాయకులు ఇజ్జగిరి రాములు పాల్గొని శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు, ఈ కార్యక్రమంలో ఏళ్ల చంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## గోపా అధ్యక్షుడిగా బొమ్మెన సందీప్ గౌడ్ ఎన్నిక

ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలం





జనగామ జిల్లా, బచ్చన్నపేట మండలం గౌడ ఆఫీషియల్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ (గోపా) బచ్చన్నపేట మండల అధ్యక్షుడిగా బచ్చన్నపేట గ్రామానికి చెందిన బొమ్మేనా సందీప్ గౌడ్ ను ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. గౌరవ అధ్యక్షుడిగా నల్లగోని బాలకిషన్ గౌడ్. గౌరవ సలహాదారుడుగా మూసిని వీర గౌడ్, ప్రధాన కార్యదర్శి కొయ్యడ లింగం గౌడ్, ఉపాధ్యక్షులు వనమైన వెంకటేష్ గౌడ్, కలకుంట్ల శ్రీనివాస్ గౌడ్, కోశాధికారి బూరుగు భాస్కర్ గౌడ్, ఆర్గనైజింగ్ కార్యదర్శి కక్కెర్ల గణేష్ గౌడ్, కార్యదర్శులు కక్కెర్ల సంజీవులు గౌడ్, బొమ్మేనా మహేష్ లను ఏకగ్రీవంగా ఎన్నకొన్నారు. అధ్యక్షుడు బొమ్మేనా సందీప్ గౌడ్ మాట్లాడుతూ.. తన ఎన్నికకు సహకరించిన గౌడ కుల బాంధవులకు కృతజ్ఞతలు తెలిపారు.